దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 313 | ది. 12-2-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## బాధలున్నా... బకాయిలు చెల్లింపు

- రూ.22,507 కోట్ల పాత బకాయిలు చెల్లించాం
- ఇది ఈ ప్రభుత్వ నిబద్ధత
- ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలివ్వాల్సిందే
- ఆర్థిక శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం వల్ల ఏర్పడ్డ నష్టాలు వెంటాడుతున్నా, ఆర్థిక ఇబ్బందులు, బాధలున్నప్పటికీ కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఎనిమిది నెలల్లోనే రూ.22,507 కోట్ల పాత బకాయిలను చెల్లించగలిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది ఈ ప్రభుత్వ నిబద్ధకు నిదర్శనమన్నారు. చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఏర్పడిందని, ఎన్నో సవాళ్లు ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినప్పటికీ క్రమశిక్షణతో పాత బకాయిలను కూడా తీర్చగలిగేలా ఆర్థిక శాఖ పనిచేయడం సంతోషదాయకమని ఆ శాఖ అధికారులను ప్రశంసించారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇచ్చిన ప్రజంటేషన్‌పైన సీఎం స్పందించారు. గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతన్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం లాంటి పనులు కూడా చేపడుతున్నామని, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద, నీటిపారుదల, రహదారులు తదితర పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేశామన్నారు.

**త్వరలోనే డీఎస్సీ నిర్వహిస్తాం..** త్వరలోనే డీఎస్సీ నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపడతామని సీఎం చంద్రబాబు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రావాల్సిన నిధులు ఎంతమేర రాబట్టగలుగుతామో ఆ మేర రాబట్టేలా పని చేయాలన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో గాడిలో పడాలంటే మరికొంత సమయం పడుతుందన్నారు.

**వేతనాలకు రూ.85 వేల కోట్లు..** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.

## టైమ్ కు వచ్చేసిన చంద్రబాబు - అవాక్కైన అధికారులు..?



**అమరావతి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ఏపీ సచివాలయంలో ఇవాళ ఓ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సచివాలయం కేంద్రంగా పాలన సాగించేందుకు ఎక్కువగా మొగ్గు చూపే సీఎం చంద్రబాబు ఇవాళ కార్యదర్శులతో ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని శాఖల కార్యదర్శులతో పాటు విభాగాధిపతులు కూడా హాజరు కావాల్సి ఉంది. అయితే ప్రభుత్వంలో సాధారణంగా అధికారులు కీలక భేటీలకు సైతం సకాలంలో హాజరు కాకపోవడం అలవాటుగా మారుతోంది.ఇదే క్రమంలో సీఎస్ విజయానంద్ తో పాటు కీలక శాఖల కార్యదర్శులు ఇవాళ ఉదయం సీఎం చంద్రబాబుతో జరిగే కీలక భేటీకి హాజరు కావాల్సి ఉంది. ఈ మీటింగ్ ప్రారంభ సమయం దగ్గరపడుతున్నా వారు ముందుగా సమావేశం జరిగే ఛాంబర్ కు చేరుకోలేదు. అయితే సీఎం చంద్రబాబు మాత్రం ఠంచనుగా వచ్చేశారు. దీంతో ఆయనకు స్వాగతం పలకాల్సిన సీఎస్ విజయానంద్ అక్కడ లేకుండా పోయారు. చివరికి సీఎం పొలిటికల్ సెక్రటరీ చంద్రబాబుకు స్వాగతం పలికి లోపలికి తీసుకెళ్లారు. అనంతరం సీఎస్, ఇతర అధికారులు అక్కడికి వచ్చారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో పాలన పరుగులు తీయించాలని మంత్రులతో పాటు అధికారుల్ని కూడా పదే పదే సీఎం చంద్రబాబు కోరుతున్న నేపథ్యంలో ఆయన కూడా సమయపాలన పాటిస్తున్నారు. కానీ అధికారులు మాత్రం సీఎం చంద్రబాబు సకాలంలో వస్తారని భావించలేదని ఈ ఘటన చూస్తే అర్థమవుతోంది. అయితే చంద్రబాబు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా కార్యదర్శుల భేటీకి హాజరై ఎప్పటిలాగే ఫైళ్ల క్లియరెన్స్ పై వారికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసుతో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెరగాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. ఫైళ్లు ఎక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనే దానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్షించి, ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని, వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఆర్థికేతర ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదని, ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, సంవత్సరం వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటు మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈఓ తెలిపారు. మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని చెప్పారు.

## బాటిల్‌పై రూ.10 పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం

- 90 వేల దరఖాస్తులే షాపుల కేటాయింపులో పారదర్శకతకు నిదర్శనం
- గీత కులాల షాపుల్నీ పారదర్శకంగా కేటాయిస్తున్నాం
- నవోదయం 2.0తో సారా రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** మద్యం దుఖాణాలకు 14 శాతం మార్జిన్ పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఏ మాత్రం గండి పడే అవకాశం లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బాటిల్ పై రూ.10 పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మద్యం షాపుల కేటాయింపు నుండి బ్రాండ్ల పునరుద్ధరణ వరకు ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరించిందన్నారు. మద్యం పాలసీకి సంబందించి గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను అన్నింటినీ సరిదిద్దుతూ తమ ప్రభుత్వం నూతన మద్యం పాలసీని రూపొందించి అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుచున్నదన్నారు. మద్యం షాపులకు ఏకంగా 90 వేల దరఖాస్తులు వచ్చాయని, తద్వారా ప్రభుత్వానికి రూ.1800 కోట్ల మేర ఆధాయం వచ్చిందన్నారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ల సమక్షంలో నిర్వహించి పారదర్శకంగా షాపులు కేటాయించడం జరుగుచున్నదన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న ఆరు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ షాపుల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత కార్మికులకు 340 షాపులు కేటాయించడం జరిగిందని, ఈ విషయంలో కోర్టుకు వెళ్లినవారు భంగపడ్డారన్నారు. రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని, 12 రకాల పరీక్షలు నిర్వహించిన తదుపరే షాపులకు తరలిస్తున్నామన్నారు. ఎక్కడా ఎవరి ప్రమేయం లేకుండా డిపోల నుండి వచ్చే ఇండెంట్ ఆధారంగా మాత్రమే మద్యం కేటాయింపులు చేస్తున్నామన్నారు. బెల్టు షాపుల విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా ఉందని, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంలో ప్రతి బాటిల్‌ని మానిటర్ చేయడం జరుగుచున్నదన్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తూ పట్టుబడితే, మద్యం ఇచ్చిన షాపుకు తొలిసారి రూ.5లక్షల జరిమానా విధిస్తామని, మరోసారి పట్టుబడితే ఏకంగా లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సారా రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో త్వరలోనే నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ విషయంలో అవసరమైన మేరకు పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

## రెప్పపాటు కూడా అంతరాయం ఏర్పడవద్దు

- 1912 నెంబర్ వినియోగదారులందరికీ చేరాలి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో spdcl పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచీగా మంత్రులు మరియు కార్యదర్శుల సమావేశం

- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి



**అమరావతి, ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను బాగస్వామ్యం చేస్తూ వారికి దశ దిశ నిర్ధేశించే విధంగా మరియు రాష్ట్రాభివృద్ధికి ఒక దిక్సూచీగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రులను, కార్యదర్శులను కార్యోన్ముఖులుగా చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలను ఈ సమావేశంలో జారీ చేయడం జరిగిందన్నారు. ఫైళ్ల క్లియరెన్సును వేగవంతం చేయాలని, ఫైనాన్స్ కు సంబంధించినవి మినహా మరే ఇతర ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారన్నారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఫైనాన్సుకు సంబందించిన ఫైళ్లను సి.ఎస్.తో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ-ఆఫీసు అమలుపై సమీక్షిస్తూ ఈ మాసాంతానికల్లా అన్ని శాఖలు ఈ-ఆఫీసుకు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలని, వారితో దురుసుగా ప్రవర్తించ వద్దని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వాటి తక్షణ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" విజన్‌ను అనుసరించి 15% వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారన్నారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను రాబట్టే విధంగా మంత్రులు, కార్యదర్శులు కృషిచేయాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి లక్ష్యాలను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని కార్యదర్శులు గుర్తించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జిఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరును ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఇంకా రెవెన్యూ, హోం, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్ విభాగాల్లో పెండింగ్ లో నున్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారన్నారు. పెన్షన్ పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు, దేవాలయ సేవలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడమే కాకుండా వారి సంతృప్తి స్థాయికి దిగువ ఉన్న శాఖలు వాటి పనితీరును మెరుగుపర్చుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ) విధానాన్ని రాష్ట్రంలోని అన్ని శాఖలు ఈ నెలఖారులోగా అవలంబించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. దాదాపు రూ.50 కోట్ల పైబడిన ప్రాజక్టును క్షణ్ణంగా ట్రాక్ చేస్తూ ఆ ప్రాజక్టుల సమస్యలను త్వరితగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ క్రింద ప్రస్తుతానికి దేవాదాయ, రెవిన్యూ, ఇందన, ఏపిఎస్ఆర్టిసి, అన్న క్యాంటీన్, పిజిఆర్స్, సిడిఎంఎ తదితర ఏడు శాఖకు సంబందించి 158 సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని, మిగిలిన శాఖలకు సంబందించి మరో 500లకు పైగా సేవలను అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రజల కోరికలు, డిమాండ్లు, అభిప్రాయాలను కూడా తెలుసుకునేందుకు కూడా ఈ వాట్సాప్ సేవలను భవిష్యత్తులో అన్ని శాఖలు వినియోగించాలని, ఈ యాప్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. వాయిస్-ఎనేబుల్డ్ సేవలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆయన తెలిపారు.

## వీఐపీల కోసం కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేస్తున్న ఏపీ ప్రభుత్వం

**అమరావతి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ఏపీలోని కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 9.2 కోట్లతో 10 కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సిద్ధం చేసేందుకు సంబంధించి రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం చంద్రబాబుతో పాటు వీఐపీల భద్రత కోసం కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపింది. 10 టయోటా ఫార్చ్యూనర్ వాహనాలు కొనుగోలు చేసి, వాటిని బుల్లెట్ ప్రూఫ్ గా మార్చాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ... ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు కూడా తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక గతంలో ఉన్న వాహనాలకు ఈ కొత్త బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు అదనం కానున్నాయి.

## బీసీ కార్పొరేషన్ ఋణాల దరఖాస్తు గడువు పెంపు

- ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ.
- 2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు.

**విజయవాడ, ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను గడువులోగా యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు రుణాల దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగిను ఒదని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**గడువు పెంపు లబ్ధిదారులకు తెలిసేలా చూడాలి..** స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగించిన విషయంపై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని మంత్రి సవిత సూచించారు.

**CHANGE OF NAME**

I Thammi Srinivas, H/o Thammi Premakala, R/o 28-84/2 Shivaji Nagar, Sri Rama Takis Badhepally, Jadcherla District. Changed my Name from Thammi Srinivasulu to Thammi Srinivas as per Aadhar All Purposes.

**CHANGE OF NAME**

I, **BURRI THEJRAM (Old Name), S/o. Burri Samba Siva Rao**, Resident of Door No.12-6-11/A, Hart Street, Tarapet, Vijayawada, NTR District-520001, A.P. India. I have changed my name as **BURRI TEJRAM, S/o. Burri Samba Siva Rao (New Name)**. Hereafter my name is known as **BURRI TEJRAM, S/o. Burri Samba Siva Rao (New Name).**

## ఘనంగా కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలు



**పెడన,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** పెడన మండల పరిధిలోని కూడూరు పంచాయతీ కృష్ణాపురం గ్రామము నందు కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు వేముల శోభనాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు మరియు పెడన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకట నగేష్ గారు పాల్గొని 51 మంది పాల ఉత్పత్తి దారులకు కుక్కర్లు పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో అర్జా వెంకట నగేష్ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో యూనియన్ మరింత ప్రగతి పథంలో నడుస్తున్నది అని దానిలో భాగంగా దేశం లోనే ఎక్కడా లేని విధంగా గరిష్ఠ పాల ధర మరియు ధర వత్యాసం 10 శాతం తో కలిపి కేజీ ఫ్యాట్ నకు 902 రూపాయలు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ 1965 సంవత్సరంలో పామర్రు లో పాల సేకరణ ప్రారంభించబడి నేటితో 60 సంవత్సరములు నిండిన శుభ సందర్భంగా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్ర పరిధిలోని గ్రామాలలో కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమమును పాడి రైతులు పండుగ వాతావరణం లో స్వీట్స్ పంపిణి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వేంకటేశ్వరరావు గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సూపర్ వైజర్ పెయ్యేటీ బసవ రాజ కుమార్ వేతన కార్యదర్శి వేణు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు. అలాగే బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో కూడా సంఘం అధ్యక్షుడు కాగిత జయరాం ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చొప్పకట్ల వరప్రసాద్ నూతన కార్యదర్శి ఆంజనేయులు టెస్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయం

● గొట్టుముక్కల రఘురామరాజు



**పెడన,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ఈనెల 27వ తేదీన జరగనున్న కృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థి ఆల పాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ అడ్వర్టైజ్ బోర్డు కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. పెడన మండలం చోడవరం ఎస్ వి పల్లి గ్రామాల్లో మంగళవారం నాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ తో కలిసి ఆయన శాసనమండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పట్టభద్రులు అయిన ఓటర్లను ఆయన స్వయంగా కలుసుకొని శాసనమండలి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్న విషయాన్ని గుర్తించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షుడు గూడవల్లి భద్రాచలం స్థానిక పాల సంఘం అధ్యక్షుడు ఊసా జ్వాలా బాబు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం



**పిఠాపురం,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరమని, కార్తికేయ హాస్పిటల్ వైద్యులు మొగలి కాశీ విశ్వనాథం అన్నారు.మంగళవారం పట్టణంలోని స్థానిక సీతయ్యగారి తోటలో గల కార్తికేయ హాస్పిటల్స్ తరుపున రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిమిత్తం తయారు చేయించిన 15 బార్ గేట్లను పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.బార్ గేట్లను అందజేసిన వైద్యులు కాశీ విశ్వనాథం ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై మణి కుమార్, ఎస్సై జాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## మండల వైసిపి పార్టీ నూతన అధ్యక్షుడు కావూరి వినయ్ కుమార్ నియామకం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** గంపలగూడెం మండలం వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వైసీపీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలతో కావూరి వినయ్ కుమార్ ను మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ అందించారు. రాబోయేవన్నీ మంచి రోజులేనని నియోజకవర్గం లో అత్యధిక గ్రామపంచాయతీలను గెలిచే లక్ష్యంగా సమిష్టిగా పని చేద్దామని స్వామి దాసు పిలుపునిచ్చారు.

## అమ్మ మనసు మహోన్నతం



**విస్సన్నపేట,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమై పలు విషయాలు విద్యార్థులను అడిగి ఆర్డిఓ మాధురి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు అందించే మెనూ ఎంతో బాగుందని ఆహార పదార్థాలు బాగున్నాయని ఆర్డీవో మీడియా సమావేశంలో చెప్పారు. విద్యార్థులతో కూర్చొని భోజనం చేయటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి అమ్మ పాత్ర పోషిస్తూ పక్కన కూర్చున్న విద్యార్థి భోజనం చేసేటప్పుడు పళ్లెంలో కోడిగుడ్డు అడ్డం రాకుండా భోజనం చేసే విధానాన్ని అమ్మ వలె నేర్పటంతో పాటు అన్నం పరబ్రహ్మ స్వరూపం గా భావించి ఆర్డిఓ కళ్ళకు అద్దుకొని భోజనం చేయటం అందర్నీ ఆకర్షించింది. విద్యార్థుల బోధనా విధానం గతం రోజు చెప్పిన పాఠాలు, పారిశుద్ధ్యం తదితరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ లను పరిశీలించారు.

## వైభవంగా అంకమ్మతల్లి గ్రామోత్సవం



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలోని అంకమ్మ తల్లి అమ్మవారి వార్షిక తిరునాళ్ల లో భాగంగా రెండో రోజైన మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల అర్చన, సుప్రభాతసేవ నిర్వహించిన ఆలయ అర్చకులు సాయి వేణు శర్మ అనంతరం కుంకుమ పూజ, ఆకుపూజలను శాస్త్రక్తంగా నిర్వహించారు. తదుపరి ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ పై అమ్మవారి ఉత్సవ విగ్రహం ఉంచి మేళతాళాల నడుమ గ్రామంలోని వీధుల్లో అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిపారు. తమ ఇంటి ముందుకు వచ్చిన అమ్మవారికి భక్తులు హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబురావు, మోహన్ కుమార్, హేమంత్ కుమార్, తులసీరాం ప్రసాద్, చలసాని మహేష్, వీరమాచనేని మహేష్, గుళ్లపల్లి సుమన్ కుమార్, మూల్పూరి ఉమామహేశ్వరరావు, లింగం వీరభద్రరావు తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన పెన్షన్ దారుల విశ్రాంతి భవనం






**మచిలీపట్నం,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా మచిలీపట్నం ఉపఖజానాధికారి కార్యాలయంలో విధిగా పెన్షన్ దారులు జనవరి 1 నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు వార్షిక ధృవీకరణ పత్రం లైఫ్ సర్టిఫికెట్ ను అందచేయవలసి ఉంది. కృష్ణాజిల్లా లో 5394 మంది పెన్షన్ దారులున్నారు. ప్రతి నెల సుమారుగా 22కోట్ల రూపాయలు పెన్షన్ బ్యాంకు ద్వారా పంపిణీ చేయబడుతుంది. ఇందుకై పెన్షనర్లు వారి ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్, ఫించను పుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ నంబర్ తో కార్యాలయానికి రావలసి ఉంటుంది. లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించని పక్షంలో వారికి పెన్షన్ నిలుపుదల చేయబడుతుంది. కాబట్టి పెన్షన్ దారులందరూ విధిగా వారి లైఫ్ సర్టిఫికెటును సమర్పించేందుకు కార్యాలయానికి హాజరవుతారు. కార్యాలయానికి హాజరు కాలేనివారు మీ సేవా కేంద్రంలో గానీ ఇంటర్నెట్ సెంటర్లో గానీ, పింఛనుదారుల సంఘములో గానీ వారి లైఫ్ సెర్టిఫికెట్ ను జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు. లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించేందుకు వచ్చే పెన్షనర్లు కొంత సమయం వేచి ఉండేందుకు, విశ్రాంతి తీసుకునేందుకు ఉపఖజానాధికారి కార్యాలయం ఎదురుగా పెన్షన్ దారుల విశ్రాంతి భవనం ఉంది. కానీ దానికి సరైన మరమ్మత్తులు చేయకపోవడంతో పెన్షనర్ల విశ్రాంతి భవనం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం దాని నిండా పాత ఆఫీస్ స్టేషనరీ ఉంచారు. విశ్రాంతి భవనం మరమ్మత్తులకు ఎటువంటి శ్రద్ధ చూపకపోవడంతో శాశ్వతంగా మూత పడింది. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించేందుకు వచ్చే వారు 60 సంవత్సరాలు పైబడినవారు. గతంలో వారికి కూర్చోవడానికి విశ్రాంతి భవనం ఉండటం వల్ల వారికి కొంత సమయం వేచి ఉండటానికి ఇబ్బంది లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు అది కాస్తా మూతబడటంతో ఉపఖజానాధికారి కార్యాలయం వరండాలో ఏర్పాటు చేసిన రెండు సిమెంట్ బెంచీలపై వేచి ఉండవసిన పరిస్థితి ఏర్పడింది.అవి కేవలం ఐదారుగురు కూర్చోవటానికే సరిపోవటంతో మిగిలిన వారు ఎండలో నిలబడాల్సిన పరిస్థితి. కనీసం ఈ ఎండాకాలంలో వృద్ధులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. పెద్ద వయసు వారు కావడంతో వారికి ఇబ్బంది అయిన తరువాత స్పందించే కన్నా ముందే అధికారులు గానీ పెన్షన్ దారుల యూనియన్ నాయకులు గాని స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెన్షన్ దారుల విశ్రాంతి భవనం మరమ్మత్తులకై ఉపక్రమించాలి. మరమ్మత్తులు సాధ్యపడని పక్షంలో పాత భవనం స్థానంలో నూతన భవనాన్ని అయినా నిర్మించాలని పెన్షన్ దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కలంకారి కొత్త డిజైన్ ల పై అవగాహన సదస్సు



**పెడన,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం గ్రామంలో స్నేహిత కలంకారి యూనిట్ దగ్గర హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సహకారం తో వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో కొత్త రకాల డిజైన్ ల పై ఎర్త్ కలర్స్, ఫాబ్రిక్ పైన రంగులు అద్దే విధానం పై ట్రైనర్ యక్కల పీతంభరదరరావు మంగళవారం తెలియజేసారు హ్యాండి క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ నుండి ఫీల్డ్ ఆఫీసర్ సుదీప్ కలంకారి కార్డ్స్ గురించి మరియు డిపార్ట్మెంట్ కలంకారి ట్రైనింగ్ గురించి డిపార్ట్మెంట్ ఎక్సిబిషన్ గురించి లోన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాసురావు డిజైనింగ్ ట్రైనర్ ఎక్కల పీతంబరధరరావు హ్యాండక్రాఫ్ట్ డిపార్ట్మెంట్ ఫీల్డ్ ఆఫీసర్ సుదీప్ వాసవ్య మహిళా మండలి సభ్యులు లక్ష్మణ్ హాసిని మరియు కలంకారి ఆర్టిసన్స్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి బీసీ నేత "భేరి" సత్కారం



**హైదరాబాద్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ నాయకుడు గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ వాసెపల్లి గంగాధర్ రెడ్డి నాలుగు సంవత్సరాలు కార్పొరేటర్ పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, ఉపాధ్యక్షులు రాయుడు, ఉరడి మలకయ్య, బి రాంబాబు నాయక్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళా సోదరిమణులు, యువజన నాయకులు, కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. గచ్చిబౌలి డివిజన్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గంగాధర్ రెడ్డి కి గచ్చిబౌలి డివిజన్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 14న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**కాకినాడ,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** కాకినాడ ఉప రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో బస్ డ్రైవర్లకు ఈ విషయాన్ని తెలియజేస్తూ, వారిని ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలసిందిగా కోరారు.అలాగే రక్తదాన శిబిరం కూడా నిర్వహించడం జరుగుతుందని డ్రైవర్లు ఎవరైనా రక్తదానం ఇవ్వదలచినచో సెల్ నెంబర్ 9154294668ను సంప్రదించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు(అవసరమైన వారికి ఉచిత కళ్ళ జోళ్లు ఇవ్వబడును),బి.పి,జనరల్ చెకప్,ఇ.సి.జి(గుండె సంబంధిత) మొదలైనవి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

## ఏకత్మ మానవతావాది శ్రీ పండిట్ ధీన్ దయాళ్



**ఆగిరిపల్లి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ది. ఆగిరిపల్లి మండల కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు కొవ్వలి బాబురావు అధ్యక్షతన జరిగిన,ఏకాత్మతా మానవతా వా దాన్ని, అంత్యోదయ సిద్ధాంతాలను ప్రవచించిన భారతీయ జనసంఘ్ (బిజెపి) సిద్ధాంతకర్త,గొప్ప తత్వవేత్త, జన్ సంఘ్ అధ్యక్షులు శ్రీ పండిట్ దీన్ దయాల్1968 ఫిబ్రవరి 11 న పార్టీ సమావేశం కోసం రైల్లో ప్రయాణం చేస్తూ వారణాసి సమీపంలో పండిట్ ధీన్ దయాళ్ ఉపాధ్యాయ రైల్వేస్టేషన్లో ( గతంలో మొగల్ సరాయి) ధీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశ విచ్ఛిన్నకర దుష్టుల చేతుల్లో హత్యగావించబడ్డారు వారి పార్థివదేహాన్ని స్టేషన్ సమీపంలో పడవేశారు. జనసంఘ్ పార్టీ స్థాపించిన రోజు నుంచి ప్రధాన కార్యదర్శిగా, తరువాత అధ్యక్షులుగా అహర్నిశలు కృషి చేస్తూ దేశంలో రెండవ పెద్ద పార్టీగా నిలిచేలా చేశారు . ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని వారు ప్రవేశపెట్టారు. ఏకత్మ మానవతా వాది, వారు బ్రహ్మచారిగా ఉంటూ దేశ సేవలో వారి జీవితాన్ని అంకితం చేశారు కార్యకర్తలకు ఎప్పుడూ ఆదర్శప్రాయుడు పండిట్ ధీనదయాళ్ ఉపాధ్యాయ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజక వర్గ నాయకులు బిజెపి నాయకులు గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు,చనుమోలు బాబురావు, సొంగ దీనరాజు,చక్రాల రామ కిరణ్ రాజు,గాంభీరపు రవికుమార్ ,మంచాల రాజు,దేశమాల కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చెప్పటిన తహసీల్దార్ శాంతి లక్ష్మి..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా మైత్రి రోడ్డు ముండ్లపాడు రోడ్డు, బైపాస్ రోడ్డు లో గుంతలు ఉండటంతో అధి గ్రహించిన తాసిల్దార్ శాంతిలక్ష్మి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. జెసిపి సహాయంతో మరమ్మతులు చేపట్టారు. అమ్మవారి తిరునాళ్లకు వచ్చే భక్తులు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా జాగ్రత్తగా తీసుకుంటున్నామని ఆమె తెలిపారు

## కూటమి అభ్యర్థి 'ఆలపాటి 'గెలుపు మండలికే వన్నె తెస్తుంది

● బాపులపాడు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, టి.డి.పి నాయకులు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి, విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు శాసనమండలికే వన్నె తెస్తుందని గన్నవరం నియోజకవర్గ టి.డి.పి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఈరోజు ఉదయం బాపులపాడు మండలం రంగన్నగూడెంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎం.ఎల్.సి ఓటర్లుగా వున్న ఉపాధ్యాయులను ప్రజా ప్రతినిధులు, టి.డి.పి నాయకులు కలిసి కరపత్రాలను పంపిణీచేసి ఓటును అభ్యర్థించారు. అనంతరం గ్రామంలోని మహిళా పట్టభద్రుల ఓటర్లను ఇంటింటికి వెళ్ళి కలిసి ఆలపాటికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, ఓటు వేసే విధానం కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రంగన్నగూడెం నుండి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అనుభవం, ఆలోచనా విధానం యువత, ఉపాధ్యాయులకు ఎంతగానో మేలు చేస్తుందని, అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుందని, ప్రజలకు మంచి సంక్షేమం అందుతుందని, కేంద్రంలో మోడీ... రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం దేశానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఆలపాటికి అత్యధిక మెజారిటీని అందించే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఓటు వేసే విధానాన్ని ప్రతి ఒక్క ఓటరుకు వివరించాలని అన్నారు. బాపులపాడు మండలంలో 2,600 ఓట్లు ఉన్నాయని వీటిలో 100 శాతం పోలింగ్ అయ్యేలాగా చేసి ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో పోలింగ్ బూత్ ఇన్చార్జ్ లు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, ఎస్.ఎం.సి చైర్మన్ నత్తా అబ్రహాం, టి.డి.పి బూత్ లెవెల్ ఏజంట్ లు కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, గ్రామ టి.డి.పి నాయకులు మందపాటి రాంబాబు, కొలుసు రాంబాబు, పుసులూరి సత్యప్రసాద్, ఆలపాటి రాంబాబు, మైనేని శ్రీనివాసరావు, నెరుసు తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతమ్మ పెద్ద తిరుణాళ్ళు ప్రారంభం



ప్రత్యేక పూజలు చేస్తున్న ఈ ఓ. ఈ.ఈ.



అన్నదానం వద్ద ఏర్పాట్లు పరిశీలించిన నందిగామ ఆర్ డీ ఓ బాలకృష్ణ



దీక్ష స్వాములతో ఎర్రుపేక్కిన పెనుగంచిప్రోలు

**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలు మంగళవారం ఉదయం 6.8 నిముషాలకు అఖండ జ్యోతి స్థాపన తో వైభవంగా ప్రారంభమాయ్యాయి. తొలుత ఆలయ ఈ ఓ కిశోర్ కుమార్ దంపతులు,ఆలయ ఈ. ఈ. రమా ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాలు లాంచనంగా ప్రారంభించిన్నారు, శ్రీ శంభు లింగేశ్వర స్వామి శివాలయం లో ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన, గోపి, ఆధ్వర్యంలో తిరుముడి సమర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కిశోర్ కుమార్, ఈ. ఈ రమా తదితరులు పాల్గొన్నారు. స్థానిక మున్నేటి లో భక్తులు జల్లు స్నానాలు ఆచరించారు.మ-నేటి అవతలి ఒడ్డున ఉన్న తిరుపతమ్మ ఆడిటోరియంలో భక్తులు విరాళాలు తో దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఈ. ఓ. కిశోర్ కుమార్, ఈ. ఈ. రమా ప్రారంభించారు. గ్రామానికి నాలుగు వైపుల నుండి వచ్చే ప్రవేటు వాహనాలను భక్తులకు ఇబ్బంది కలుగకుండా నిర్ణయించిన ప్రదేశాల వద్దనే నిలిపి వేశారు, అమ్మ వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చి ఆలయ పరిసరాల్లో బస చేశారు. వారంతా ఒక్కసారిగా ఆలయ ప్రాంగణం లోకి రావడం తో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిట లాడాయి. క్యూ లై న్లు నిండిపోయి ఆలయం బయటి వరకు భక్తులు వేసి ఉన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తగ్గు చర్యలు తీసుకున్నారు. తోపులాట జరుగకుండా పటిష్ట మైన భారీకెట్స్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో 40 సిసి కెమెరాలతో ప్రత్యేక పరిశీలన పెట్టారు, పోలీసులు డోన్ కెమెరా ల సాయంతో పర్యవేక్షణ చేస్తున్నారు.నందిగామ ఆర్ డీ ఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ రెవిన్యూ,పంచాయతీ అధికారులతో పాటు తిరుపతమ్మ దేవస్థానం అధికారులు సిబ్బంది ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. ఆలయ ప్రాంగణం లో అత్యవసరం కోసం 108 అంబులెన్సు, అగ్ని మాపక శాఖ శకటాన్ని అందుబాటులో ఉంచారు.

**ఎరు పేక్కిన పెనుగంచిప్రోలు..** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గోపయ్యాస్వాముల మాలాధారణ దీక్ష స్వాములు సుమారు 30 వేల మందికి పైగా గ్రామం లోకి ప్రవే శించటం తో పెనుగంచిప్రోలు గ్రామం స్వామి వారి ఎర్రుపు దుస్తుల తో విధులన్నీ ఎరు పేక్కి పోయాయి.గ్రామం లోని శంభు లింగేశ్వరస్వామి శివాలయం వద్దనుండి దప్పుల మేళాల తో ఊరేగింపు గా ఆలయం లోకి ప్రవేశించి అమ్మ వారిని దర్శించు కొని తిరుముడులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఇ ఓ లు. ఉమా పతి,తిరుమలేశ్వర రావు,ఏ ఇ లు రాజు, అరవింద్,సూపర్ డెంట్ శ్రీనివాస్ ఆలయ ఇన్ స్పెక్టర్ బత్తుల కృష్ణ, మన్నెం. నసింహారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28న ఢిల్లీ లో జరిగే సదస్సును జయప్రదం చేయండి



**తొర్రూర్ ఫిబ్రవరి 11(వార్తా ప్రభ)**ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవికోరారు.గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 28న చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనంఅవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తి కి కలుగుతున్న అపార నష్టాల పై చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనార్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధాని అమలు చేస్తున్న విధానాల మూలంగా కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అకాశానికి పెరుగుతున్నాయ అన్నారు. వారి ప్రయోజనాల కోసమే నేడు కేంద్రంలో ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తూ కార్పొరేటర్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇతర అనేక సమస్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను చేపట్టనున్నామని ఆయన అన్నారు. అందులో భాగంగా ఈనెల 10 నుంచి 25 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను సంఘటిత పర్చనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, తొర్రూర్ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింత నవీన్, ఏఐయుకే ఎస్ డివిజన్ నాయకులు గజ్జి యాకయ్య, టి యు సి ఐ జిల్లా నాయకులు తండా నరేష్ తో పాటు సురేందర్,యాకయ్య,రాజు వెంకన్న, రాముర్తి,రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు?

**అధికారంలో ఉన్నప్పుడు 90 శాతం... లేనప్పుడు 60 శాతం**
**కూకట్ పల్లి ఎమ్మెల్యేకు మతి భ్రమిస్తుంది?**
**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మద్ది రెడ్డి యుగంధర్ రెడ్డి**



**కూకట్ పల్లి,ఫిబ్రవరి11(వార్తప్రభ):**గత ఎన్నికల ముందు 90 శాతం పనులు పూర్తి అయినాయని చెప్పుకొచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఆగ్రహించారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో లేనప్పుడు మరో మాట మాట్లాడడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఎన్నికల చివరి దశలో తన నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని అనేక సందర్భాల్లో, అనేక విలేకరుల సమావేశంలో, అనేక బహిరంగ సభల్లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. మరి ఈనాడు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తగ్గించి చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్**



**తొర్రూర్ ఫిబ్రవరి 11(వార్తా ప్రభ)**అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ అన్నారు. ఇసుకసురాలపై కఠినంగా వ్యవహరించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు.తొర్రూర్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ) కేసులు పెట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# బాడీబిల్డింగ్ ప్రయాణం.. గమ్యం కాదు!!

● ఓర్పు, అభిరుచి, పట్టుదలతో మెడల్స్ ● శారీరక, మానసిక దృఢత్వంతో ఛాంపియన్ షిప్
● "ట్రూ ఫిట్" పర్ఫెక్ట్ ప్లేస్ ఫర్ బాడీ ఫిట్ ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**బాడీబిల్డింగ్ ప్రయాణం.. గమ్యం కాదు అని అన్నారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు మంగళవారం రామగుండంలోని ట్రూ ఫిట్ జిమ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంధ్యారాణి పాల్గొని బాడీ బిల్డర్, విజేత ముజమ్మిల్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ....... ఈనెల 10వ తేదీ సోమవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో షఫీ సమీ క్లాసిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ముజమ్మిల్ పాల్గొని ఐదవ స్థానంలో నిలివడం అభినందనీయమని అన్నారు. శారీరక, మానసిక దృఢత్వంతో ఛాంపియన్ షిప్ మెడల్స్ సాధ్యమని తెలిపారు. ఓర్పు, అభిరుచి, పట్టుదలతో కాంపిటీషన్లలో విజేతలుగా నిలవవచ్చని అన్నారు. "ట్రూ ఫిట్" పర్ఫెక్ట్ ప్లేస్ ఫర్ బాడీ ఫిట్ అని జిమ్ కోచ్, నిర్వాహకులను ప్రశంసించారు బిజెపి నేత సంధ్యారాణి.

# విదేశీ పెట్టుబడులకు తెలంగాణ అనువైన ప్రాంతం!!

● పారిశ్రామిక విధానం దేశంలోనే నెంబర్ వన్ ● "అమెరికన్ సెనేటర్స్"తో ఎమ్మెల్యే "మీట్ అండ్ గ్రీట్"
● దౌత్య సంబంధాలపై మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)** విదేశీ పెట్టుబడులకు తెలంగాణ అనువైన ప్రాంతం అని తెలిపారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ మేరకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో అమెరికా సెనేటర్స్, బిజినెస్ మాన్లతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతినిధులతో విదేశీ పెట్టుబడులు, దౌత్య సంబంధాలపై చర్చలు జరిపారు. తెలంగాణ అవలంబిస్తున్న పారిశ్రామిక విధానం దేశంలోనే నెంబర్ వన్ అని అన్నారు. ఈ సమావేశం అమెరికా, తెలంగాణ సంబంధాలను మరింత బలపరిచే విధంగా దోహదపడుతుందని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు

# క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు

● స్వీయ నియంత్రణ కలిగిన కళారూపం కరాటే ● విక్టరీ షోటోకాన్ మాస్టర్ సురేష్ సేవలు అభినందనీయం ● గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆత్మవిశ్వాసం విజయ తీరపు అంచులు అని అభిప్రాయపడ్డారు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విక్టరీ షోటో కాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 250 మంది కరాటే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి గ్రేడింగ్ బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.....క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. శక్తిని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కరాటే విద్యలో భాగంగా చూడాలి అని, తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను కరాటే నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. స్వీయ నియంత్రణ కలిగిన కళారూపం కరాటే అని, నేటి సమాజంలో అమ్మాయిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందికి కరాటే శిక్షణ ఇస్తూ వారి అభివృద్ధిలో, కరాటే కెరియర్లో కీలకపాత్ర పోషిస్తున్న విక్టరీ షోటో కాన్ సీనియర్ కరాటే మాస్టర్ ఒడ్డేపల్లి సురేష్, ఇతర మాస్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రామకృష్ణ, ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కూడళ్ళ సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్,ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్,ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్,గచ్చిబౌలి జంక్షన్,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు.ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు.జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ,కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్ ఫిబ్రవరి 11 (వార్తాప్రభ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొబ్రాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహ రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,అజయ్ చౌదరి, దూసకాంతి వెంకటేష్, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (వార్తాప్రభ))** : కుత్బుల్లాపూర్ కు చెందిన సామాజిక సేవా కార్యకర్త శ్రీ లక్ష్మీ టెంట్ హౌస్ ప్రొప్రైటర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తాలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్నార్తులకు కడుపు నింపడమే లక్ష్యంగా గత రెండు దశాబ్దాలుగా ముందుకు వెళుతున్నానని, తనకు చేతనైనంత తనవంతు సహకారం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సమశక్తి అవార్డు గ్రహీత కే సుభాష్, లేబర్ యూనియన్ నాయకులు కే రాంబాబు, మహేష్, కళావతి నగర్ శ్రీనివాస్, 150 సెకండ్ డివిజన్ అధ్యక్షులు కే శ్రీనివాస్, ఆర్టీసీ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కే రమణ రెడ్డి, ఆదర్శనగర్ శ్రీనివాస్, సూరారం యూనివర్సిటీ జిమ్ అధినేత సామాజిక కార్యకర్త కే వేణు, కుత్బుల్లాపూర్ పాత్రికేయులు యజ్ఞ, పర్వేజ్ అహ్మద్, నిజాం మహమ్మద్, ఇతర నాయకులు తదితరులు పాల్గొని, ఆదినారాయణ రెడ్డి మరిన్ని విస్తృతమైన ప్రజాధరణ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం సమర్పణ



**దుండిగల్ ఫిబ్రవరి 11 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# బండి రమేష్ కు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి10(వార్తప్రభ):**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్.సోమవారం బాలాజీ నగర్ డివిజన్ లోనీ కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి డివిజన్ 121 సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శివ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కె.యం. ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గార్డెన్ బస్తీ నాయకులు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (వారా ప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గార్డెన్ బస్తీలో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందిన ఉప్పల హరి వేణుగోపాల్, బస్తీ వాసులతో కలిసి మంగళవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు, అనంతరం బస్తీ అభివృద్ధికి సహకరించాలని ఆయనని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన అధ్యక్ష, కార్యవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు, బస్తీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

# ఎడిటోరియల్

## రైల్వే జోన్ ఇచ్చినా బీజేపీకి సుఖం లేదుగా !

అదేంటో కేంద్రంలోని బీజేపీ విశాఖకు ఇటీవల కాలంలో కొన్ని వరాలు ప్రకటించినా పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం లేదు సరికదా విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఎన్నడూ లేని విధంగా ఇంకా చెప్పాలీ అంటే చాలా ఏళ్ళ తరువాత ఒక భారీ ఆర్థిక ప్యాకేజి దక్కింది. ఏకంగా 11 వేల 400 కోట్ల రూపాయలతో ఈ ప్యాకేజిని కేంద్రం ప్రకటించినా విశాఖలోని ప్రజా సంఘాలు వామపక్షాలు ఉద్యమ కారులు ఎవరూ సంతోషంగా లేరు. విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయమని చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాదు సొంత గనులు కేటాయించాలని కూడా కోరుతున్నారు. సెయిల్ లో విలీనం చేయాలని పట్టుబడుతున్నారు. దాంతో ఇంతటి భారీ ప్యాకేజి ఇచ్చినా మైలేజ్ అయితే రావడం లేదు అన్నది ఒక చర్చగా ఉంది. ఇక చూస్తే విశాఖకు రైల్వే జోన్ ని కేంద్రం ప్రకటించింది. ఇది ఒక అర్ధ శతాబ్దం కలగా ఉంది. ఎపుడో 1970 ప్రాంతంలో విశాఖ నుంచి లోక్ సభకు ఎంపీగా వ్యవహరించిన దివంగత తెన్నేటి విశ్వనాథం విశాఖ రైల్వే జోన్ డిమాండ్ ని తొలిసారి పార్లమెంట్ లో వినిపించారు. అది అలా మొదలైన ఉద్యమంగా సాగినా కూడా సాకారం కాలేదు. విభజన తరువాత ఎట్టకేలకు పదకొండేళ్ళకు విశాఖకు జోని మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అంతే కాదు వాల్తేరు డివిజన్ ని విశాఖ డివిజన్ గా మార్చింది. అయితే విశాఖ డివిజన్ లో ఉండే రైల్వే లైన్ల మీద ఇపుడు విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు అన్నీ కొత్త చిచ్చుని రాజేస్తున్నాయి. కకే రైల్వే లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ఏమిటి అని ప్రశ్నిస్తున్నాయి. ఏటా పదివేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే కొత్తవలస కిరండోల్ రైల్వే లైన్ ని ఒడిశాలోని రాయగడ డివిజన్ కి కేటాయించటం పట్ల వైసీపీ సహా అన్ని పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీని మీద అరకు ఎంపీ కేంద్ర రైల్వే శాఖకు లేఖ కూడా రాశారు. కేకే లైన్ లోనే అరకు ఉందని పర్యాటక క్షేత్రంగా ఉన్న అరకు వల్ల ఆదాయం ఎక్కువగా వస్తునదని అంతటి లాభసాటి రైల్వే లైన్ ని తీసేస్తే విశాఖ డివిజన్ కానీ రైల్వే జోన్ కానీ ఏమి లాభమని ప్రశ్నిస్తున్నారు. దీని మీద బీజేపీ ఏపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరి కూడా కేంద్రంతో మాట్లాడుతామని చెబుతున్నారు. దీంతో రైల్వే జోన్ విషయంలో అయితే కూటమికి పెద్దగా సంతోషం లేకుండానే ఈ డిమాండ్లు చేస్తున్నాయని అంటున్నారు. అయితే రాయగడకు వెళ్ళిన కేకే లైన్ ని విశాఖ డివిజన్ లో కలుపుతారా అన్నది ఒక చర్చ. ఎందుకంటే ఒడిశా ఈ విషయంలో పట్టుదలగా ఉంది. అక్కడ ఉన్నది బీజేపీ ప్రభుత్వం. దాంతో ఏపీ కూటమి ప్రభుత్వం గట్టిగా హై లెవెల్ లో పట్టుబడితేనే ఈ పని అవుతుందని లేకపోతే లేదని అంటున్నారు. కావాలనే ఒడిషాకు లాభం కోసమే కేకే లైన్ ని అక్కడ కలిపారు అని విమర్శలు ఉన్నాయి. మొత్తానికి చూస్తే రైల్వే జోన్ విషయంలో ఇప్పటిదాకా సాగిన ఉద్యమాలు ఇపుడు కేకే లైన్ ని విశాఖ రైల్వే డివిజన్ లో విలీనం చేయాలని కొత్త ఉద్యమాలను చేసేలా పురి గొల్పుతున్నాయి.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):-**మండల పరిధిలోని జూపూడి గ్రామంలో గల నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ తృతీయ మరియు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి అనే అంశంపై మంగళవారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా వెల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ శరవణన్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలు ఎదుర్కునేటప్పుడు సమయపాలన ప్రధాన ఆయుధంగా వాడుకోవాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రణాళిక బద్ధంగా పోటీ పరీక్షలు ఎదుర్కోవాలన్నారు. ముఖ్యంగా జిప్యాట్ ఇలాంటి పరీక్షలో విజయం సాధించడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చుని , ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చును తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ శరవణన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మోహన్ కృష్ణ, సీనియర్ అధ్యాపకులు రవికుమార్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కే బి ఎన్ కళాశాల్లో ఈ నెల 14, 15 తేదీల్లో వచన కవిత్వంపై వర్క్ షాప్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** కళాశాల విద్యార్థులకు వచన కవిత్వ రచనలో శిక్షణ ఇచ్చి, వారిలో సృజనాత్మక నైపుణ్యాలను పెంచాలనే లక్ష్యంతో 'వచన కవిత్వ రచన' పై రెండు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు కె.బి.ఎన్. కళాశాల డాక్టర్ జి.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (నెల్లూరు), కృష్ణా విశ్వవిద్యాలయం, తమ కళాశాల తెలుగు విభాగం సంయుక్త నిర్వహణలో ఈ నెల 14, 15 తేదీల్లో శిక్షణ జరుగుతుందని పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థులందరూ ఈ వర్క్ షాపులో పాల్గొనవచ్చున్నారు. ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య యల్లాప్రగడ మల్లికార్జునరావు, సుంకర గోపాల్, బండ్ల మాధవరావు తదితర ప్రముఖులు పాల్గొని, వచన కవిత్వంపై శిక్షణ ఇవ్వడంతో పాటు, వారిచేత కవిత్వం రాయిస్తారని తెలిపారు. తెలుగు భాష పట్ల, రచనల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులందరూ ఈ వర్క్ షాపులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పాల్గొనదలచిన విద్యార్థులు తమ కళాశాల గుర్తింపు పత్రాలతో 14వ తేదీ ఉదయం గం.9లకు హాజరుకావచ్చని తెలిపారు.

# వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా శిఖామణి సెంటర్, బడవపేట, వుడ్ పేట, గుణదల ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యర్థాలను కచ్చితంగా సేకరించాలని, రోడ్డుపైన ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు ట్రాక్టర్లలో గార్బజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లకు తరలించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. నగరంలో ఉన్న అన్ని మరుగుదొడ్లను మరమ్మతులు చేయించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, మరుగుదొడ్లలో నీటి సరఫరా, బకెట్లు తదితర సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని వాటర్ ట్యాంక్ వద్ద నమ్మ టాయిలెట్లను పరిశీలించి అధికారులను ఆదేశించారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న గుణదల మేరీమాత ఉత్సవాలలో విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని నిరంతరం పారిశుధ్య నిర్వహణ, అధికారుల పర్యవేక్షణలో జరగాలని త్రాగునీటి సరఫరాలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుణదల మేరీమాతను దర్శించుకున్న ఎమ్ పి చిన్ని తనయుడు కేశినేని వెంకట్





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుణదల మేరీమాత ఆలయాన్ని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు కేశినేని వెంకట్ సందర్శించారు. గుణదల మేరీ మాత ఉత్సవాలు సందర్భంగా మంగళవారం గుణదల చర్చిలో కేశినేని వెంకట్ కొవ్వొత్తులు వెలిగించి మేరీమాత ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుణదల పుణ్యక్షేత్రం రెక్టార్ యేలేటి విలియం జయరాజు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేశినేని వెంకట్ కు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గుణదల మేరీమాత పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై మేరీమాత ఆశీస్సులు మెండుగా అందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ దాసరి గాబ్రియేల్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న) ,టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సొంగా సంజయ్ వర్మ, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఆంజనేయులు, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జి.వి.నరసింహారావు, తూర్పు నియోజకవర్గ ఐటిడిపి ఇన్చార్జ్ సిద్దెల వివేక్, గుణదల చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.విజయరాజు, కౌన్సిల్ సభ్యులు దాసరి సిల్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేసేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రతి సర్కిల్ లో, సర్కిల్ పరిధిలో గల వినియోగదారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలన్న ఆదేశాలు జారీ చేయగా, మంగళవారం విజయవాడ నగర పాలక సంస్థ మూడు సర్కిల్ కార్యాలయాల్లో, జోనల్ కమిషనర్లు వినియోగదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్ పరిధిలోని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మకాల హోల్సేలర్లు, రిటైలర్లు, హోటల్ , క్యాటరింగ్, కర్రీ పాయింట్ , బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాప్ యజమానులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్ జి ఓ స్, స్వయం సహాయక బృందాల, సభ్యులందరితో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం మరియు అమ్మకం దాని వల్ల వచ్చు అనర్థాలు, అనారోగ్య సమస్యలు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ చట్ట ప్రకారం 120 మైక్రోన్స్ పరిమాణం కన్నా తక్కువ పరిమాణం గల సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకం మరియు వాడకం నిషేధమని, అయినట్టును సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలు చేసిన, వినియోగించిన చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులు, పర్యావరణం హితంగా ఉండే పదార్థాలతో తయారు చేయబడిన వస్తువుల వాడకాన్ని వారికి తెలిపారుఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, గోపీనాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, శానిటరీ సూపర్వైజర్లు శివరాంప్రసాద్, ఓబేశ్వరరావు సలీం అహ్మద్, సోమరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు, పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పై యువత అప్రమత్తంగా ఉండాలి.

### సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయండి.
### :జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలిపట్నం : ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**సైబర్ మోసాల పై యువత అవగాహనతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.ప్రపంచ సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ చాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైబర్ మోసాలపై ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల రెండవ మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా .డిజిటల్ అరెస్ట్, కేవైసి , ఓ.టి.పి, నెట్ బ్యాంకింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ స్కామ్,లాటరి స్కామ్స్, క్రెడిట్ , డెబిట్ స్కామ్స్, ఫిషింగ్, ఫేక్ యాప్స్, లోన్ స్కామ్స్, వర్క్ ఫ్రం హోం స్కామ్స్, జాబ్ స్కామ్స్,యు.పి.ఐ. స్కామ్స్, లోన్ స్కామ్ వంటి వాటికి సంబంధించి ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతుంటాయని తెలిపారు. సైబర్ మోసాలకు సంబంధించి ఇంటర్నెట్ భద్రతా సూచనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని అన్నారు. ముఖ్యంగా ఓటిపి ). ఆధార్, పాన్ లేదా బ్యాంకు వివరాలను కాల్స్ ద్వారా ఎప్పుడూ వెల్లడించ కూడదన్నారు. అనధికారిక ఆధార్ చెల్లింపు నోటిఫికేషన్లపై జాగ్రత్త వహించాలని, కెవైసి నవీకరణల పేరుతో పాన్, ఆధార్ లేదా బ్యాంకు వివరాలు అడిగే అనధికార సంఖ్యల నుంచి లింకులను ఎప్పుడూ క్లిక్ చేయరాదన్నారు. వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు అడిగే అనధికార కాల్స్ కు ఎప్పుడూ స్పందించకూడదని తెలిపారు. పేమెంట్స్ స్వీకరించడానికి క్యూఆర్ కోడ్స్ స్కాన్ చేయడం లేదా ఓటిపి/ పిన్ లను పంపడం చేయరాదని, ఇవి మోసగాళ్లు స్కామ్ కోసం ఉపయోగించుకుంటారని తెలిపారు. టెలికాం శాఖ లేదా ట్రాయ్ నుండి వచ్చే వాయిస్ కాల్స్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అన్నారు. ఆన్ లైన్ లో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, డిజిటల్ ఐడెంటిటీ రక్షించుకోవాలని,అసలైన కొరియర్ సేవలు, బుక్ చేయని పార్సెల్ కోసం ఫీజు చెల్లించమని అడగడం, అధిక రాబడులు కలిగిన ఆన్ లైన్ పెట్టుబడుల ఆఫర్లను నమ్మవద్దున్నారు. మీ మొబైల్లోని యాప్స్ క్రమం తప్పకుండాసమీక్షించుకోవాలన్నారు. ఉపయోగం కాని యాప్స్ ను తక్షణమే తొలగించుకోవలన్నారు.ఎటువంటి ప్రభుత్వ సంస్థలు (పోలీస్,సి.బి.ఐ, ఈడి) వీడియో లేదా వాయిస్ కాల్స్ ద్వారా ఎటువంటి దర్యాప్తు చర్యలు కానీ లేదా అరెస్టు కానీ చేయలేవని, సున్నితమైన లావాదేవీల కోసం పబ్లిక్ వైఫై ని ఉపయోగించుకోకూడదని తెలిపారు. సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయటం కాని లేదా ఉపయోగించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, ఎన్ఐసి ఏడిఐఓ సెల్వినా, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేష్ ,కలెక్టరేట్ ఏవో, సెక్షన్ సూపరిండెంట్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ భోజన సమయంలో ఆకస్మిక తనఖీ నిర్వహించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నా క్యాంటీన్ భోజన సమయంలో ఆకస్మిక తనఖీ నిర్వహించారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం మధ్యాహ్నం గాంధీజీ మహిళా కళాశాల వద్దగల అన్న క్యాంటీన్ ను భోజన సమయంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి భోజనంలో నాణ్యత ఎలా ఉంది, సమయానికి భోజనం పెడుతున్నారా, త్రాగునీరు, వాడుక నీరు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, వంటి విషయాలపై అర తీశారు. అన్న క్యాంటీన్ లో ఉన్న మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే చేయించాలని, అధికారులను ఆదేశించారు.

## మూలపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):-** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిమ్రా నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని మూలపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన గురించి నర్సింగ్ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా ఉండుటకు వ్యక్తిగత, శారీరక పరిశుభ్రత పాటించాలని, చేతులను క్రమపద్ధతిలో శుభ్రం చేసుకునే విధానంని విద్యార్థులకు తెలియచేశారు. నులిపురుగులు ఎదుగుదలకు ఆటంకంగా మారతాయని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా కడుపులో ఉన్నటువంటి నులిపురుగులు, దబ్బ పురుగులు, రక్తహీనతకు కారణమైన మొదలగు పురుగులు చనిపోతాయని తద్వారా ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి సిబ్బంది, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రాక్ పిల్లర్, నిమ్రా నర్సింగ్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రానైట్ వ్యర్థాలను అనుమతించని ప్రాంతాల్లో వేయవద్దు

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి ఫిబ్రవరి 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో మైనింగ్, ఆర్ అండ్ బి అధికారులు మరియు గ్రానైట్ యజమానులతో మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, నిర్దేశించిన నియమావళి ప్రకారం గ్రానైట్ వ్యర్థాలను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. గ్రానైట్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, పరిసరాల పర్యావరణం దెబ్బతింటుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మైనింగ్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రానైట్ యజమానులు కూడా ప్రభుత్వ నిబంధనలను పాటించి వ్యర్థాలను వర్గీకరించి, తగిన ప్రదేశాల్లో నే పంపించాలని హితవు పలికారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనింగ్ ఆర్ అండ్ బి అధికారులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపించిన త్రివిధ విద్యార్థులు



**నూజివీడు,: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామానుజం ఎడ్యుకేషనల్ సొసైటీ, రామచంద్రపురం, బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు నిర్వహించిన 35 వ జాతీయ గణిత ప్రతిభా పాఠవ పరీక్షలో ప్రతిభచూపిన త్రివిధ విద్యార్థులువై, సత్యనారాయణ 6వ జిల్లా మొదట స్థానం,అనన్య రాగం 6 వ 2 వ స్థానం,దుర్గా శరణ్య జిల్లా రెండో స్థానంలో నిలిచింది.డి.సుమతి 7వ తరగతి,బి.షణ్ముఖ నందన్ 8వ తరగతి జిల్లా ద్వితీయ,ఎస్ఆర్ఎస్ రుద్రిత్,ఎం.గీతిక లక్ష్మిఎంవీఎస్ పవన్ కృష్ణ 9వ తరగతి,వి.చైతన్య,బి.చిరుత శ్రీ 10వ తరగతి జిల్లా ప్రథమ స్థానం,యశ్వంత్ నాయుడు అను విద్యార్థులు ప్రతిభ చేయించారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## అన్ని చెక్ పోస్ట్ ల వద్ద కోళ్లు, గుడ్ల రవాణా వాహనాల తనిఖీలు నిర్వహించండి....... జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం : ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**బర్డ్స్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, వ్యాధి జిల్లాలో ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సరిహద్దు జిల్లాలలో బర్డ్స్ ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లాలో ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి వైరస్ వల్ల వస్తుంద ని తొలుత కోళ్ల కు, అనంతరం మనుషులకు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల ఉభయ తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి శాంపిల్స్ నిర్ధారణలో పాజిటివ్ లక్షణాలు వచ్చాయని తక్షణమే ఆయా జిల్లాల యంత్రాంగం అన్ని రక్షణ చర్యలు తీసుకుందన్నారు. ఇతర జిల్లాల నుండి వాహనాల రాకపోకలు లేకుండా చేశారన్నారు. పది కిలోమీటర్ల వరకు సర్వే లెన్స్ చేశారన్నారు .మన పొరుగు జిల్లా లలో బర్డ్ ఫ్లూ వ్యాధి ఉంది కాబట్టి ఆ జిల్లాల నుండి కోళ్ళు, గుడ్లు రాకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. వ్యాపారస్తులు కూడా తక్కువ ధరకు పక్క జిల్లాలల నుండి తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహిస్తారని, ఆ జిల్లాల నుండీ వచ్చే గుడ్లు, కోళ్ళు, మాంసం ఉత్పత్తులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న కోళ్ల కి ఎటువంటి ఇబ్బందిలేదని, అయితే వాటిని ఎక్కువ బాయిల్ చేసి తినడం మంచిదన్నారు. ఇతర జిల్లాల నుండి వాటిని మన జిల్లాలోకి రాకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది జిల్లాలోని అన్ని కోళ్ల ఫామ్స్ లను పరిశీలించి అక్కడ శానిటేషన్ , తీసుకుంటున్న రక్షణ చర్యలు, వ్యాక్సినేషన్ ను పరిశీలిస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని కోళ్లకు వాక్సినేషన్ చేసి ప్రొటెక్షన్ లోనే ఉంచామన్నారు. ఎన్ని రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వైరస్ లోడ్ అయితే ఇబ్బంది ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇతర జిల్లాల నుండి రాకుండా చూడాలన్నారు. ఇందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లవలె సర్వేలెన్స్ టీమ్ ఏర్పాటు చేశామన్నారు.ప్రతి మండలంలో రెండు నుండి మూడు టీములు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచామని,ఎక్కడైనా కోళ్లు చనిపోయి నట్లయితే ఆ రైతులను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అగ్రికల్చర్ మార్కెట్ కమిటీల చెక్ పోస్ట్ ల వద్ద పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందిని విధుల్లో ఉంచడం జరిగిందన్నారు. ఇతర జిల్లా నుండి వచ్చే వాటిని పరిశీలించి చెక్ చేసి ఇబ్బంది లేకపోతే వాటిని జిల్లాలో అనుమతిస్తున్నామన్నారు.పశుసంవర్ధక, పోలీస్, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో అన్ని చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని అనుమానం ఉండి సమాచారం అందిస్తే అరగంట లోపే పశుసంవర్ధక శాఖ అధికారులు అక్కడకు వచ్చి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో చికెన్ షాపుల వారు ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారే దానిని పరిశీలించాలన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు వారి పరిధిలోని చికెన్ షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్కడి శానిటేషన్ ప్రక్రియను పరిశీలించి రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల మన జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి రాకుండా అదుపులో ఉంచుకోవచ్చు నన్నారు. వారం పది రోజుల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎందుకంటే వాతావరణంలో ఉష్ణోగ్రత స్థాయి పెరగడంతో వైరస్ చనిపోయే అవకాశం ఉందని అన్నారు . మనుషులకు కూడా వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ చికెన్, గుడ్లను బాగా ఉడికించి తీసుకోవాలని సూచించారు. హెూటల్స్, రెస్టారెంట్ లో కూడా పూర్తిగా బాయిల్ చేసిన వాటిని తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఫ్లూ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారి శాంపిల్స్ తీసి పరీక్షించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, ఎక్కడైనా పక్షులు చనిపోతే వాటిని పూర్తిగా శానిటేషన్ చేయాలని, చనిపోయిన వాటి సమాచారాన్ని స్థానికంగా ఉండే పశు సంవర్ధక శాఖ అధికారులకు అందించాలని ఆదేశించారు.బర్డ్స్ ఫ్లూ వ్యాధిని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యాధి ప్రబలకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహులు వివరించారు.

## మండవల్లి కాపు సంఘ అధ్యక్షుడిగా చెన్నం శెట్టి నందకిషోర్.



**మండవల్లి ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ)**మండవల్లి మండల కాపు సంఘ అధ్యక్షుడిగా పెరికేగూడెం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి నందకిషోర్ నియమితులయ్యారు.ఇటీవల పెదన నియోజకవర్గం నరసప్ప చెరువు నందు కృష్ణా జిల్లా అధ్యక్షుడు కూనసాని నాగబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ కాపు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు చేతుల మీదుగా నందకిషోర్ మండవల్లి మండల అధ్యక్షుడిగా ధ్రువీకరణ పత్రం అందుకోవడం జరిగింది. నియమితులైన నందకిషోర్ మాట్లాడుతూ,తనను నమ్మి అధ్యక్ష బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.కాపుల ఐక్యతకు,సంఘ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు.నందకిషోర్ 2009లో ప్రజారాజ్యంలో జాయిన్ అయ్యి జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## మానసిక ఒత్తిడికి గురవుతున్న ఉపాధ్యాయులు



**విస్సన్నపేట : ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలో ఎంఈఓ 1 సేవలు అందుబాటులో లేక మండలంలోని ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలుగా మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎంపీడీవో చిన్న రాట్నాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. సర్వీస్ రిజిస్టర్లు ఎంట్రీలు అప్డేట్ కావలసి ఉన్నాయని ఏ కొండూరు ఎంఈఓ విస్సన్నపేట మరియు విజయవాడలో కూడా ఇంచార్జి విధులు నిర్వహించటం వలన తాము ఇబ్బందులు పడుతున్నామని వారు తెలియజేయడం జరిగింది. 5 యూనియన్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## .గుత్తిలో పండిట్ దీన్ దయాల్ కు ఘనంగా నివాళులు

**గుత్తి: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**గుత్తి బీజేపీ కార్యాలయంలో మంగళవారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప, స్థానిక బీజేపీ నాయకులతో పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఆత్మవిశ్వాసం కీలకం

బండనైనా చీల్చుకుని
బయటికి వచ్చే విత్తును
తీక్షణంగా గమనించు!
దాని స్ఫూర్తి స్వీకరించు!
విషమ పరిస్థితులెన్ని
తారసిల్లిన కూడా
లెక్క చేయక ఎదిగే
మొక్క ధైర్యం గాంచు!
ప్రయత్నం చేస్తేనే
ఏదైనా సాధ్యమే!
అడ్డంకులు ఎదురైనా
విజయాలిక తథ్యమే!
తొణకని ఆత్మవిశ్వాసం
గుండె నిండా సాహసం
విజయాలకు తొలి అడుగు



బ్రతుకులో రక్షణ గొడుగు

**గద్వాల సోమన్న**
,9966414580

## పార్కు సిబ్బందికి బట్టలు, కొబ్బరి నూనె, చెప్పులు అందించాలి.

### సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పార్కు సిబ్బందికి ఆప్కాస్ వర్కర్లకు ఇస్తున్న మాదిరిగా బట్టలు, కొబ్బరి నూనె, చెప్పులు అందించాలని మినిస్టీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఎస్వి. ఎస్. చలం, దారా రాంబాబు, యూనియన్ నాయకులు బుద్దె రాజా మాట్లాడుతూ నగర వ్యాపితంగా ఉన్న పార్కులలో సుమారు 300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఆప్కాస్ వర్కర్లకు ఇస్తున్న మాదిరిగా పార్కులలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, చెప్పులు అందించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 15 వేల రూపాయల జీతం చెల్లిస్తున్నారని అందులోనే ఈఎస్ఐ, పిఎఫ్ కటింగ్ అవుతున్నాయని అన్నారు. ఈ జీతం చాలీచాలకుండా ఉన్నదని, దీనితోనే వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం 26 వేల రూపాయల జీతం ఉండాలని డిమాండ్ చేశారు. అలాగే వీరందరినీ పర్మనెంట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. పనులకు వచ్చేందుకు కూడా చార్జీలు పోను ఎవరికి సరిపడా నిధులు ఉండటం లేదని అన్నారు. ఈ సందర్భంగా సమస్యలు విన్న కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తుపాకుల ప్రతాప్, విజయ్, టి ఉమా, డాంగే, కృష్ణవేణి, సీత, జి రమణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధిద్దాం

● ప్రతి ఓటును కీలకంగా భావించాలి ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ● గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా జంపాల సీతారామయ్య నియామకం





**మంగళగిరి ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):-** 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రభంజనాన్ని కొనసాగిస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అఖండ మెజార్టీ సాధించేందుకు కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని కోరారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మంగళగిరి నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ జంపాల సీతారామయ్య. ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జంపాల నియోజకవర్గంలో కూటమినేతలు కన్వర్లు, బూత్ కన్వీనర్లల సమావేశం నిర్వహించి అందర్నీ సమన్వయపరుస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు జంపాల. గత ఎనిమిది నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాధించిన విజయాలను తెలియపరుస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటు అభ్యర్థించాలని సూచించారు. ప్రతి ఓటును కీలకంగా భావించి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు సాధించేలా ప్రయత్నించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్, ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తుందని, వాటికి బలం చేకూరాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటర్లను వ్యక్తిగతంగా కలుస్తూ, ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు.పలు ఎన్నికల్లో ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించిన జంపాల సీతారామయ్య అనుభవంతో మంగళగిరిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అఖండ మెజార్టీ సాధించేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు. తప్పకుండా అందరి కృషితో మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో రాజేంద్ర ప్రసాద్ గెలుస్తారని ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు స్థానిక నేతలు కార్యకర్తలు.

## నవ చేతన తో మాదకద్రవ్యాల వ్యాప్తికి చెక్

### విద్యార్థులకు వినూత్నంగా అవగాహన కల్పిస్తున్న సుజనా ఫౌండేషన్



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** యువతలో నానాటికి పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగానికి చెక్ పెట్టేందుకు కే బీ ఎన్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్ , క్రిస్ప్, మరియు ఎస్ పి వై ఎమ్ , అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో కొత్తపేట కే బీ ఎన్ కళాశాలలో ఆవరణలో మంగళవారం డ్రగ్ అవేర్నెస్ మరియు లైఫ్ స్కిల్స్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు..“నవచేతన “అనే సరికొత్త కార్యక్రమంతో మాదకద్రవ్యాల వ్యాప్తికి చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పశ్చిమ లోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు చెడుసావాసాలకు అలవాటు పడకుండా, పొగాకు, ఆల్కహాల్, గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వలన జరిగే అనర్థాలను గురుంచి మరియు లైఫ్ స్కిల్స్ గురించి నిపుణులైన ట్రైనర్స్ బృందం సందేశహాలను నివృత్తి చేసే కార్యక్రమం నిర్వహించారు...ఢిల్లీకి చెందిన సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ యూత్ అండ్ మాసేస్ (యస్ పి వై ఎం) ఢిల్లీకి చెందిన సంస్థ ప్రతినిధి ట్రైనర్ గ్యారీ రైడ్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మాదకద్రవ్యాల వినియోగం పట్ల,జీవిత నైపుణ్యాల పై అవగాహన కల్పించడం వలన భవిష్యత్తులో వివిధ పరిస్థితులలో ఎదురయ్యే ప్రమాదాలను అంచనా వేయడం నేర్చుకుంటారని తెలిపారు. తద్వారా వారిలో సామర్థ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ అనేది విద్యార్థుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి శిక్షణను ఇవ్వటం ద్వారా వారిలో ఆత్మ గౌరవాన్ని పెంపొందించడం శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు అవకాశం ఉందన్నారు. జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలను, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు మరియు పొగాకు వినియోగం వల్ల జరిగే నష్టాలను గురించి వివరించారు. కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ సిబ్బంది, క్రిస్ప్ టీం,మరియు యస్ పీ వై ఎమ్ ట్రైనర్లు మనీష్ కుమార్, బిలాల్ అహ్మద్, సునీల్ కుమార్ వివిధ పాఠశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చరిత్రకారుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ

### బిజెపి మండలాధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11(వార్తా ప్రభ ప్రతినిధి):-**పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఒక చరిత్రకారుడుగా ఎప్పటికీ నిలిచిపోతారని కొనియాడారు బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి. ఆయన వర్ధంతి సందర్భంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొప్ప భారతీయ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, పాత్రికేయుడు, సామాజికవేత్త, రాజకీయ శాస్త్రవేత్త, భారతీయ జన సంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు మరియు బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయను ప్రవచించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు.అనంతరం కాచవరం అమ్మ నాన్న ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్,బిజెపి నాయకులు పయ్యావుల రాము, గుంజా అనిల్,లీగల్ సెల్ ఉప్పల వెంకట రమణ కుమార్ ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదర్శ స్వయంసేవక్ పండిట్ దీనదాయల్ ఉపాధ్యాయ

### తమ్మినేని మాధురి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి):-**ఆర్ఎస్ఎస్ ఆదర్శ స్వయంసేవక్ గా పండిట్ దీనదాయల్ ఉపాధ్యాయ అందరి ప్రశంసలు పొందాలని తెలిపారు కొండపల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు తమ్మినేని మాధురి. భారతీయ జనతాపార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి ఆధ్వర్యంలో పండిట్ దీనదాయల్ ఉపాధ్యాయ వర్ధంతి నిర్వహించారు. దీందయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1937లో సనాతన ధర్మ కళాశాలలో చదువుతున్నప్పుడు ఉపాధ్యాయ ఆర్ఎస్ఎస్ ప్రయాణం ప్రారంభించారని, సంఘ విద్యలో శిక్షణ పొంది, ఆర్ఎస్ఎస్ విద్యా విభాగంలో శిక్షణ పూర్తి చేసి ఉపాధ్యాయ ఆర్ఎస్ఎస్ జీవితకాల ప్రచారక్ అయ్యారు. ఆయన లఖింపూర్ జిల్లాకు ప్రచారక్గా మరియు 1955 నుండి ఉత్తరప్రదేశ్కు ఉమ్మడి ప్రాంట్ ప్రచారక్ గా పని చేశారని చెప్పారు. ‘ఆయన ప్రసంగం సంఘ్ యొక్క స్వచ్ఛమైన ఆలోచన-ప్రవాహాన్ని ప్రతిబింబిస్తుంది కాబట్టి ఆయన ఆర్ఎస్ఎస్ యొక్కఆదర్శ స్వయంసేవక్గా పరిగణించబడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమములో రేగళ్ల రఘునాథ రెడ్డి,బొర్రా ప్రవీణ్, కునలయుగంధర్, దాము భవాని, సానాపతి నాగమణి,వల్లెం కృష్ణకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు క్షేత్రస్థాయిలో కష్టపడి ఆలపాటి రాజాని గెలిపించాలి.

### ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**మండవల్లి ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ)** ఈరోజు ముదినేపల్లి మండలం, పెద్దపాలపర్రు గ్రామములో మండల టిడిపి అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి నివాసం వద్ద కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం,ముదినేపల్లి మండల బూత్ ఇంచార్జిలు మరియు మండల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ,నాయకులు క్షేత్ర స్థాయిలో కష్టపడి ఆలపాటి రాజాని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.ప్రతి ఓటరును కలిసి ఓటను అభ్యర్ధించాలని అలానే ఓటు ఎలా వెయ్యాలో అవగాహన కలపించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి,మెంటే పార్ధసారధి,నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వీరమళ్ళు నరసింహారావు,మరియు ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న సినీనటుడు విశ్వక్ సేన్.



**మోపిదేవి: అవనిగడ్డ: ఫిబ్రవరి 12 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మోపిదేవి లో వేంచేసి యున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని సినీనటుడు విశ్వక్ సేన్ దర్శిం చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు.తొలుత నాగ పుట్టలో పాలు పోసిన అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదంతో పాటు స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.కూటమి నాయకులు మండలి వెంకట్రామ్ తదితరులు విశ్వక్ సేన్ వెంట ఉన్నారు.అవనిగడ్డ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులతో కొద్దిసేపు సందడి చేశారు.

# దివంగత పండిట్ దీన్ దయాల్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బిజెపి చిట్టినగర్ మండల అధ్యక్షులు దేవిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో కలరా హాస్పిటల్ ఎదురు దీన్ దయాల్ నగర్ లో పట్నాయక్ అపార్ట్మెంట్ దగ్గర సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా కోశాధికారి శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ గొప్ప దర్శనికుడు మార్గదర్శకుడు ఆదర్శ కర్మయోగి భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ పుట్టిన జన్మస్థానంలో రెండో వ్యక్తి పండిత్ దీన్ దయాల్ 1916లో సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్లో జన్మించారు. చిన్నతనంలోనే దీ నా అని పిలిచేవారు.జాతకం చూసిన తండ్రి భగవత్ ప్రసాద్ గొప్ప ప్రయోజకుడు అవుతాడని చెప్పారని గుర్తు చేశారు. అలాగే చదువుల్లో అత్యంత ప్రభావంతుడు చిన్నతనంలోనే తండ్రి తమ్ముడు మరణించిన తర్వాత పదేళ్ల వయసులోనే ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆత్మీయులను పోగొట్టుకొని ఆత్మబలంతో పోరాడిన వ్యక్తి ఆధారంతో కాకుండా స్వతంత్రం. ముందే 1936 ఆర్ఎస్ఎస్ లో పరాయి పాలన నుంచి విముక్తి పొంది మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను ఏకాత్వ మానవత్వం అంత్యోదయ ప్రస్తావించారు. వ్యక్తి కుటుంబం ద్వారా దేశం మానవత్వం వేరువేరు కాకుండా ఒకే సూత్రం ఇముడుతాయని దీన్ని అఖండ మండల కారులో సౌమ్యవాదం వ్యక్తి వాదం లౌకికవాదం పూజ వాదం భారత దేశ సంపూర్ణ వీటన్నింటిని ప్రయత్నంలో ఏకాత్వం మానవత్వం అని దీన్ దయాల్ తెలియజేశారన్నారు. వ్యక్తి ఆధారం కాకుండా సమాజం ఆధారం ఏకాత్మం అంత్యోదయం సమాజంలో చివరి బంతిలో ఉన్నవారికి అంటే నిరుపేదలకు ఆ ఫలాలు అందించడం

**విదేశీ వస్తువులపై ఆధారపడితే నవభారత నిర్మాణం సాధించలేం** స్వదేశీ ఉత్పత్తుల వస్తువులు ప్రోత్సహించి దేశ ఆర్థిక అభివృద్ధిని చేయా లి అలాగే మరి ఆయన పుస్తకం విద్యను కాకుండా అనుభవం కూడా గడిపిన రోజులు పట్నాయక్ గుర్తు చేశారు.మీరిని జన సంఘంలో 1966లో అధ్యక్షుడిగాప్రకటించారు కాశ్మీర్లో ఆందోళన జరిగినప్పుడు గోవా ముక్తి ఆందోళన జరిగినప్పుడు అల్లరిలో జరిగించినప్పుడు పోషించిన పాత్ర ఉంది 1968 ఫిబ్రవరి 11న లక్నోనుంచి పోట్నాకు రైలు ప్రయాణం చేస్తుండగా అనుమాన పరిస్థితుల్లో ఆయన మరణించడం జరిగింది. దీన్ దయాల్ మరణం భారతదేశంలో తీరని లోటు ఆయన వారసుడైనటువంటి జాతీయ వాదన సిద్ధాంతాలను ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర సునీత, ఎన్టీఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ భోగవల్లి శ్రీధర్ , ఎన్టీ జిల్లా అవ్వారు బుల్లబ్బాయి, ఎర్రా రవి చౌదరి, ఉమాకాంత్, అనుపోజు దుర్గాప్రసాద్ పోతిన బేస్ కంటేశ్వరుడు, చొక్కర దుర్గారావు, కొరగంజి మాధవ, పిల్లా శ్రీనివాసరావు, బాయన మల్లేశ్వరరావు తదితరులు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టూ టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొండలరావు ఘటనపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించాలి.

**కూటమి పాలనలో ప్రజలకి మహిళలకి యువతకే కాదు పోలీసులకు కూడా రక్షణ లేదు. .. వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్**




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పోలీసు కమిషనర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ చిన్న కొండల రావు ఘటనే పై వెంటనే తగిన విధంగా స్పందించాలని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. సిఐ చినకొండల రావు హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసినందుకు ఉన్నత అధికారులు సూచనల మేరకు కేసు నమోదు చేసినందుకు ఒక ప్రజా ప్రతినిధి ఇష్టానుసారం మాట్లాడారని అందుకు మనస్థాపం చెంది వారు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి జీప్ వదిలేసి గత మూడు రోజులుగా విధులు కు హాజరు కావడం లేదని పత్రికల్లో వస్తున్న వార్తలకు సి పి సహేతుకంగా వివరణ ఇవ్వాలని పోతిన కోరారు. దీనిపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ గాని హెూమ్ శాఖ మంత్రి గానీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో పోలీసులకే ఇబ్బందులు వస్తున్నాయంటే రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితులు ఎంత అద్వానంగా ఉన్నాయో ఒకసారి మనం అర్థం చేసుకోవచ్చునిఅధికార పార్టీ నాయకులకు పోలీస్ శాఖ వారు హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ పోలీస్ శాఖలోని ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ అన్యాయంగా మీ ఆదేశాలను పాటించాలా? అంటూ పోతిన ప్రశ్నించారు.మీ సొంత రాజ్యాంగం ఇక్కడ చెల్లదు.మీరు ఉంటుంది భారతదేశంలోని అర్థం చేసుకోవాలి ఇక్కడ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అమలవుతుంది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొండలరావు ఘటనపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించాలనివైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ మంగళవారం కొత్తపేట పోలీసు స్టేషన్ని సందర్శరించిన సందర్భంగా ఆయన పై విధంగా అన్నారు.

# కోదండ రామాలయం నిర్మాణానికి రూ. 6 లక్షలు విరాళం

**కృత్ఞతులు తెలిపిన కమిటీ సభ్యులు**



**పెనమలూరు ఫిబ్రవరి 11 (వార్త ప్రభ ప్రతినిధి)** పోరంకి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం పున నిర్మాణనికి నాలుగురు దాతలు రూ. 6 లక్షలు విరాళం ను మంగళవారం నాడు ఆలయం అభివృద్ధి కమిటీకి అందచేశారు.తోటకూర. వీరయ్య చౌదరి భార్య సీతారావమ్మా జ్ఞాపకర్థం రూ. 1,00116, బొబ్బా.గోపాల కృష్ణ రూ. 1.00116, సమృద్ధి రియల్ ఎస్టేట్ అధినేత పొట్లూరి నాగ శ్రీనివాసరావు, పెంచల రెడ్డి రూ. 2,00116 అలానే తోటకూర కోటేశ్వరావు భార్య జ్ఞాపకర్థం ప్రజారాజ్యం రూ. 1,00116 , గుమ్మడెల్లి. గణేష్ కుమార్, పద్మ రూ. 1,00116 ఆలయం కమిటీ సభ్యులకు అందచేశారు.

# రియల్ ఎస్టేట్ ధమాల్



**విస్సన్నపేట : ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో జగనన్న కాలనీ పేరున 350 ప్లాట్లు వరకు గత ప్రభుత్వంలో పంపిణీ చేయడం జరిగింది. నాడు కాలనీ వస్తుందని కమర్షియల్ ఏరియా అవుతుందని నమ్మకంతో దగ్గరలో కొన్ని ప్రైవేటు భూములు కొందరు కొనుగోలు చేయడం జరిగింది. ప్లాట్లు ఇచ్చిన నాలుగు సంవత్సరాల లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి నిలిచిపోయింది.భూమి కొనుగోలు చేసే మేరువా ఏర్పాటు చేసి ప్లాట్లు డివైడ్ చేసి దీర్ఘకాలం ఆ వైపు అడుగు పెట్టకపోవడంతో తుమ్మ చెట్ల వనం వలె తయారవడం జరిగింది. ఆనాడు లబ్ధిదారులు ఎన్నిక ప్రజా ప్రతినిధులను దూరంగా ఉంచి గ్రామ వాలంటీర్లతోపాటు మండల తాసిల్దార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది కనుసన్నలో జరిగినట్లు సర్వత్ర వినిపిస్తుంది. మొదట ఒక జాబితా తయారు చేసి లాటరీ ద్వారా ప్లాట్ల నంబర్లను లబ్ధిదారులకు స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఎలాట్ చేశారని పలు విమర్శలు రావడంతో మలి విడత ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న కళ్యాణ మండపంలో మొదటి వాటిని రద్దుచేసి మరలా పట్టాలను అందించడం జరిగింది. పలు కాలనీలలో ఉన్న వారి కుటుంబ సభ్యులకి మరల ప్లాట్లు ఎలా వచ్చినట్లు అని ఆనాడు చర్చ జరిగింది . గత అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత కౌంటింగ్ కు వారం రోజులు ముందు విద్యుత్ స్తంభాల లైన్ లను జగనన్న కాలనీలో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పల్లె ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల లో రెండు సెంట్లు పేదలకు ఇచ్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టనుండడటంతో పాటు గతంలో ఇచ్చిన జగనన్న కాలనీల ప్లాట్లకు సంబంధించి వెరిఫికేషన్ కూడా జరగనున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతుంది. గతంలో కొందరి చేతివాటంతో పక్క రాష్ట్రాలలో నివసించే కుటుంబాలకు కూడా ప్లాట్లు అలర్ట్ చేసినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఇంటి నిర్మాణాలు చేసేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపటం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో రెండు లక్షల 50 వేల రూపాయలు వరకు గృహ నిర్మాణ శాఖ ద్వారా ఋణం అందుతుందని గత ప్రభుత్వం పట్టాలు రద్దుచేసి మూడు సెంట్లు స్థలాన్ని తమకు కూడా కేటాయిస్తే బాగుంటుందని గత ప్రభుత్వ లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కాలనీ కుటుంబాలను నమ్ముకొని చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రైవేటు స్థలాలు కొనుక్కున్నవారు త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

## ఆలయ అర్చకునిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**జగిత్యాల, ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)::**చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడిపై భౌతిక దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అర్చకులు సిరిసిల్ల పార్థసారతి కోరారు.ఆలయ అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీమదేలేశ్వర స్వామి ఆలయంలో భక్తులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల పార్థసారదిశర్మ పాల్గొని మాట్లాడుతూ భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధాన కర్తగా ఉండే ఆలయ అర్చకుని పై భౌతిక దాడి నిర్వహించడం శోచనీయమన్నారు.

# రసవత్తరంగా సాగుతున్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్

- ఉత్కంఠంగా సాగిన మ్యాచ్ లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల జట్టుపై తమిళనాడు టీం అనూహ్య విజయం
- రెండో మ్యాచ్ లో కేరళ జట్టుపై కర్ణాటక ఘన విజయం
- ప్రతి బంతిని బౌండరీకి తరలించాలన్న తపనతో పోటాపోటీగా పరుగులు చేస్తున్న యువ క్రీడాకారులు, నిప్పులు చెరిగే బంతులు వేస్తూ బ్యాట్స్ మెన్ ను హడలెత్తించిన బౌలర్లు
- అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించిన సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిల
- బుధవారం ఉదయం కేరళ వర్సెస్ తమిళనాడు, మధ్యాహ్నం ఆంధ్రా- తెలంగాణ వర్సెస్ కర్ణాటక రాష్ట్రాల జట్లకు మధ్య జరుగనున్న మ్యాచ్





**అమరావతి / మంగళగిరి: ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి):** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్ లు ఉత్కంఠభరింతగా సాగాయి. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్ధేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్ మెన్ యష్ కొటారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. తమిళనాడు జట్టు 18 ఓవర్లు ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి రెండు ఓవర్లలో 12 బంతుల్లో 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో నాలుగు పరుగులు మాత్రమే చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆంధ్రా,తెలంగాణ జట్టు గెలుస్తుందనుకున్న తరుణంలో మొదటి రెండు బంతులు బాట్స్ మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా సిక్స్ లు కొట్టడంతో లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో బంతికి క్యాచ్ అవుట్ కాగా చివరి మూడు బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భరద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్ లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్ లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు. మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్దేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులు చేసింది. కేరళ బ్యాట్స్ మెన్స్ సచిన్ 29 పరుగులు, శ్యామ్సన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్ లతో 50 పరుగులు చేయగా అర్జున్ హెుయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.. కేరళ బౌలర్లలో మణుకృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అంతిమంగా కర్ణాటక విజయాన్ని ఆపలేకపోయారు.బుధవారం ఉదయం 9 గం.లకు కేరళ మరియు తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య జరగనున్నాయి.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

# ఘనంగా కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలు







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ 60 యేళ్ల సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎండి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు, ఉద్యోగులు, వినియోగదారులు. ఈ సందర్భంగా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భముగా దీర్ఘకాలంగా ( 30 సంవత్సరములకు పైబడి) కృష్ణా మిల్క్ యూనియన్ సేవలందిస్తున్న ఎంప్లాయిస్ ని సత్కరించారు.ఈ సందర్భముగా ఛైర్మన్ మాట్లాడుతూ ఈ వజ్రోత్సవ వేడుకలను ఉమ్మడి కృష్ణా జిల్లా లో సుమారు 950 గ్రామాలలో మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో 160 గ్రామాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారని సుమారు 2 లక్షల మంది పాడి రైతులు ఈ వేడుకలను పండుగలా జరిపారని ఈ సందర్భముగా తెలియజేసారు.ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి చిల్లింగ్ సెంటర్ ను 1965 సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీన పామర్రు ప్రారంభించారు, లీటరుకు 50 పైసల కొనుగోలు వ్యయంతో మొదలైన యూనియన్ ప్రస్థానం ఈరోజున 1200 గ్రామాలలో ఏటా 11 కోట్ల లీటర్ల పాలసేకరణ, 12 వందల కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ కు చేరుకుందన్నారు. సమర్థ నిర్వహణతో 200 కోట్ల రూపాయల మిగులు నిధులను సాధించగలిగింది. లక్షాయాభైవేలమంది పాడి రైతుల కుటుంబ సంస్థగా ఉపాధి కల్పించే వనరుగా పరస్పర సహాయసహకారచట్టం పరిధిలో పాడి రైతులే నిజమైన యజమానులుగా కొనసాగుతోంది. 40 వేల కుటుంబాల జీవనానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కలుగుతుంది. దేశ సహకార రంగంలోనే ఇదొక గొప్పవిజయం. ఆనాటి నుంచి ఈనాటి వరకు కృష్ణా మిల్క్ యూనియన్ అభివృద్ధి చెందుతూ పాడి రైతులకు, అటు వినియోగదారులకు అండగా నిలిచింది. 60 ఏళ్లుగా పాడి రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఒక నమ్మకంతో కృష్ణా మిల్క్ యూనియన్ అభివృద్ధి చెందిందని తెలిపారు.ఈ సందర్భంగా వజ్రోత్సవ వేడుకల వేళ కృష్ణా మిల్క్ యూనియన్ ఎదుగుదలలో పాత్ర ఉన్నగౌరవనీయులైన ముక్కాల రాజా, పర్వతనేని వెంకటరత్నం, వల్లభనేని రంగయ్య చౌదరి, ఎర్నేని వెంకటేశ్వరరావు, డాక్టర్ సీ.ఎల్ రాయుడు, మొదలైన వారు మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాని వెంకటరత్నం , మరియు ఫ్యాక్టరీ స్థాపన లో ముఖ్య కారకుడైన డాక్టర్ వర్గీస్ కురియన్ కి మరియు ఇంకా ఎందరో ఎందరెందరో నిస్వార్థంగా సంస్థ ప్రగతికి కృషి చేశారని చలసాని వారందరికీ పేరుపేరునా ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.సమితి మొట్ట మొదటి ఛైర్మన్ శ్రీ వల్లభనేని రాజేంద్ర బాబు ని, అలాగే 27 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఛైర్మన్ గా పనిచేసిన మండవ జానకిరామయ్య సేవలను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన గుర్తింపు. మండవ జానకిరామయ్య ఎన్నో సంక్షోభాల్లో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ సంస్థను నిలబెట్టారన్నారు. న్యాయపోరాటాలు చేసి సంస్థ స్వయం ప్రతిపత్తిని కాపాడారు. ఈరోజున ఇంత ఉజ్వలంగా కృష్ణామిల్క్ యూనియన్ నిలవడానికి పరస్పర సహాయసహకార చట్టం 1995(మ్యాక్స్) ను రూపొందించి నందమూరి తారక రామారావు మన సంస్థకి స్వయంప్రతిపత్తికి కల్పించి జిల్లా పాడి రైతుల సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్య కారకులైనారు.అదే విధంగా 1997లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుని వేతనాలు సైతం సకాలంలో చెల్లించలేని పరిస్థితిలో ఉన్న మన యూనియన్ ను ఆదుకోవడానికి అప్పటి,ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిన చొరవ మరువలేనిదన్నారు. దాంతో మనం ఆర్థిక కష్టాల నుంచి బయటపడగలిగాం. సంస్థ నిలబడటానికి, నిలదొక్కుకోవడానికి ప్రభుత్వాధినేతగా ఆయన ఇచ్చిన సహకారం మరువలేనిది.ప్రస్తుతం లీటర్ కు 82 రూపాయలు అత్యధిక పాల సేకరణ ధర చెల్లిస్తున్నాం. అదే విధంగా పాడి రైతులకు నాలుగు నెలలకు ఒకసారి 10% బోనస్ ను క్రమం తప్పకుండా చెల్లిస్తునాం. ప్రతి లీటరు కు రెండు రూపాయలు సంక్షేమానికి సభ్యుల సంక్షేమానికి వెచ్చిస్తున్నాం. డాక్టర్ వర్గీస్ కురియన్ గారి మార్గ నిర్దేశాలకు అనుగుణముగా పని చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని, కురియన్ గారు వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి లో 75% రైతు కు చేరినప్పుడే సహకార స్ఫూర్తి కి సార్థకం అని తెల్పగా, వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి లో80% పైగా పాడి రైతులకు అందజేస్తున్న ఏకైక సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వుయ్యూరు అంజిరెడ్డి , అర్జా వెంకట నగేష్ , చలసాని చక్రపాణి , వి.బి.కె.వి సుబ్బారావు వేమూరి సాయి వెంకట రమణ , దాసరి వెంకట బాలవర్ధనరావు, పల్లగాని కొండలరావు, బొట్టు రామచంద్రరావు , పాలడుగు వెంకట రామ వర ప్రసాద్ , నెలకుదిటి నాగేశ్వరరావు, శ్రీమతి నెక్కలపు వాణి శ్రీ, , శ్రీమతి శనగల వెంకట శివ జ్యోతి , శ్రీమతి మద్దుకూరి వెంకట లక్ష్మి మరియు సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుగులేని మెజారిటీతో ఆలపాటిని గెలిపించండి

**- మాజీ జెడ్పిటిసి తులసిరావు**



**కృత్తివెన్ను : ఫిబ్రవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి):**కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల అనుసారం కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు లక్ష్మీపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పులగం శ్రీను లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ రావూరి తాతాజీ కృత్తివెన్ను మండలం కాపు సంక్షేమ సేన అధ్యక్షులు శీతాల తాతాజీ మరియు మానేపల్లి శ్రీనివాస్ కొప్పినేని ఆదిశేషు కాజా వీర మణికంఠ అందే వీరస్వామి దాసరి సుబ్రహ్మణ్యం ప్రత్తిపాటి నాగేశ్వరరావు దాసరి కొండ కొప్పర్తి చింతారావు పాలపర్తి తాతాజీ పులగం రాము జేమ్స్ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఓటు కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరు ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు కోరారు.

# గుడివాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..



**గుడివాడ,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** మంగళవారం ఉదయం గుడివాడ మండల పరిషత్ కార్యాలయము నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీమతి గద్దె పుష్ప రాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహించారు. సదరు సమావేశము నకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సదరు సమావేశములో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డా. నరసింహులు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశమునకు జడ్పీటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ లు మరియు మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలులో వున్నందున ఎటువంటి అభివృద్ధి కార్యక్రమములపై సమీక్ష నిర్వహించి ఉండలేదని ఎంపిడిఓ బి.వై విష్ణు ప్రసాద్ సదరు ప్రకటనలో తెలియజేశారు.

# తులసిబాబు బెయిల్ పిటిషన్..
# నిర్ణయం ఆ రోజే వెల్లడిస్తామని చెప్పిన హైకోర్టు

- రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో తులసిబాబు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు ముగిసాయి.

**ఆయన బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది..**



**ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో తులసి బాబు బెయిల్ పిటిషన్ పై హైకోర్ట్‌లో వాదనలు మ-ుగిసాయి. ఫిబ్రవరి 14న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది. అప్పటి వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై సీఐడీ కార్యాలయంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో కామేపల్లి తులసి బాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తులసి బాబు గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తులసిబాబు ఈ నెల 8న అరెస్టు అయ్యాడు. అరెస్ట్ అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ కేసులో రఘురామ ఇంప్లీడ్ పిటిషన్ వేయగా అందుకు న్యాయస్థానం అనుమతించింది. ఇదిలా ఉంటే, రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ చేసినా ఎలాంటి గాయాలు లేవని మెడికల్ రిపోర్ట్ మార్చారని గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అరె-స్ట్ కాకుండా సుప్రీంకోర్టులో ఆరు వారాల పాటు ప్రభావతి ఊరట పొందారు. ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఆమె విచారణకు హాజరైయ్యారు.

# ఈ నెల 13న జాబ్ మేళాకు ఏర్పాట్లు పూర్తి

- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వెల్లడి

**రామచంద్రపురం,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ఈనెల 13న రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాలలో నిర్వహిస్తున్న మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గారు వెల్లడించారు. భారత దేశంలోని ప్రముఖ ఐటీ సాఫ్ట్ వేర్ కంపెనీలో అర్హతగల నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా ఈ మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసామన్నారు. సేవే సత్యం..సేవే నిత్యం నినాదంతో ఈనెల 13న ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో భారతదేశంలోని 25 ఐటీ కంపెనీలు హాజరవుతున్నాయని అన్నారు. సుమారు 300 మందికి పైగా ఉద్యోగాలు కల్పించే దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. జాబ్ మేళాకు 30 సంవత్సరాలులోపు వారు హాజరు కావాలని, ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.బీటెక్,ఎంబీఏ, ఎంసీఏ,ఉత్తీర్ణత పొందిన వారు ఈ జాబ్ మేళాకు అర్హులని అన్నారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగ రహిత రామచంద్రపురం నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది మా ఫౌండేషన్ లక్ష్యమన్నారు.

# రాజశేఖరం గెలుపుతో పట్టభద్రులందరికీ న్యాయం



**కాకినాడ,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** పట్టభద్రులు అందరికీ న్యాయం చేస్తామని మృదుస్వభావి అందరికీ అందు బాటులో ఉండే వ్యక్తి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని,ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటును ఇవ్వాలని డాక్టర్ చప్పిడి, నులుకుర్తి కోరారు. కరప మండలం కరప గ్రామంలో రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు దేవ్ వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి ముద్రగడ రమేష్, కోటికల పూడి దుర్గారావు, బిజెపి నాయకులు, మండల మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులతో కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబ త్తుల రాజశేఖరం గెలుపు కొరకు కరప పంచాయతీ కార్యాలయం,తహశీల్దారు కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అలాగే ఎంఈఓ కార్యాలయం,స్థానిక రక్షక భట నిలయాలలో రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులైన ఓటర్లను ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి అభ్యర్థించారు.ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాంగానే మొదట డీఎస్సీ పై చంద్రబాబు నాయుడు సంతకం చేశారని అలాగే గుంతలు లేకుండా రాష్ట్రంలోని రోడ్లన్నీ పూడ్చారని పెన్షన్లు పెంచారని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని డీఎస్సీ కాకుండా రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకు వస్తున్నట్టు అలాగే త్వరలో అనేక మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు,లోకేష్, అలాగే పవన్ కళ్యాణ్ కి పూర్తి మద్దతును మనము ఇచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి రాజశేఖరం గెలుపుకు మనమంతా కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ఓటు చేసి రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండా వినాయక, నూకరాజు ,వెంకటలక్ష్మి, జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఐఐటి శ్రీకాకుళం కళాశాలలో
# విద్యార్థి అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం





**నూజివీడు,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం ఐఐఐటి శ్రీకాకుళం కళాశాలలో డైరెక్టర్ నూజివిడ్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా M.రాము , Dr.SK రియాజ్ హుస్సేన్ వ్యవహరించారు. కార్యక్రమంలో మాట్లాడిన M.రాము,విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం విద్యార్థులకు వీటి ద్వారా మంచి అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ECE విభాగం ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను అధికారులు సందర్శించి, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. వారి పరిశోధన, క్రియేటివిటీ, మరియు కృషిని అభినందిస్తూ, ప్రొఫెసర్ అమరేంద్ర గారు, ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకొని, మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలి"లిలి అని సూచించారు. కార్యక్రమంలో ECE HOD సుధ , క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జ్ Dr. H. S. V. వర ప్రసాద్, Associate Dean of Academics చిన్నారావు , డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ వసుంధర సహా ఇతర విభాగాల HOD లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమం విద్యార్థులకు భవిష్యత్ అవకాశాలపై స్పష్టత కల్పించి, వారు మంచి ఉద్యోగ అవకాశాలను పొందేందుకు తోడ్పడుతుందని కళాశాల యాజమాన్యం అభిప్రాయపడింది.

# కూటమి ప్రభుత్వం కృషితో క్రీడారంగం మరింత అభివృద్ధి.. ఎమ్మెల్యే రాము

- అమరావతి టి -20 క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే..





**అమరావతి,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** గ్రామీణ, పట్టణ క్రీడా కారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎక్సీల సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న అమరావతి టి - 20 క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం పరిచయం చేసు కున్న ఎమ్మెల్యే రాము వారితో మాట్లాడారు.. ఈ సందర్భంగా క్రికెట్ ఆడుతూ ఎమ్మెల్యే రాము క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించే ప్రయత్నాలు కేవలం ప్రభుత్వాలు మాత్రమే కాకుండా, సమాజంలోని వివిధ సంస్థలు, ఔత్సాహికులు ముందుకు వచ్చి తమ వంతు ప్రయత్నం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కూడిన క్రీడా వసతుల కల్పన, అంతర్జాయతీ స్థాయి క్రీడాకారులను తయారుచేయాలనే లక్ష్యంతో పలు చర్యలు తీసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. నేడు క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. పోటీల్లో ఓడిన జట్లు నిరుత్సాహం చెందకుండా మరింత పట్టుదలతో ఆడుతూ భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్న ఎక్సిల సంస్థ నిర్వాహకులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సిల సంస్థ చైర్మన్ అరుసువిల్లి అరవింద్, సంస్థ ప్రతినిధులు, వివిధ ప్రాంతాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారికి వరం.. ఘంటసాల అమృతగానం





**గుడివాడ,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** కర్ణాటక, హిందుస్థానీ సంగీతాల్లో ప్రావీణ్యం పొంది కచేరీలు చేసి, సంగీతం దర్శకత్వం చేసిన ఏకైక వ్యక్తి అమరజీవి ఘంటసాల వెంకటేశ్వరరావు మాత్రమేనని, పాటలు రూపంలో ఎప్పటికి అయన చిరంజీవిగానే ఉంటారని సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి.వి మోహనరెడ్డి, అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ (బుజ్జి)లు అన్నారు. ఘంటసాల 51వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కళాకారుల సమాఖ్య అధ్వర్యంలో స్థానిక కోగంటి రాజబాపయ్యచౌక్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, ఎటువంటి ఒత్తిడిలో ఉన్న ఆయన పాటలు వింటే మానసిక ప్రశాంతత కల్గుతుందని పేర్కొన్నారు. ఘంటసాల తన గానామృతంతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారని, ఆయన నేటితరం కళాకారులకు ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అత్మకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షులు లోయ రాధకృష్ణ, బి.వి సత్యనారాయణ, పాత శ్యామ్, నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి శాఖ గ్రంధాలయంలో.. :** ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని విశ్రాంతి ఉద్యోగి అవిరినేని వెంకటేశ్వరరావు చౌటపల్లి శాఖ గ్రంథాలయానికి విచ్చేసి జంధ్యాల పాపయ్య శాస్త్రి పుష్పవిలాపం ఆలపించి గ్రామ పెద్దలు, విద్యార్థులను ఆనంద తీరంలో ప్రయాణం చేపించి స్వర్గీయ ఘంటసాల విశిష్టత, వారు పాడి ఆనందింప చేసిన గానామృతం లోని కొన్ని పాటలను పాడి శ్రోతలను బహుగా ఆకట్టుకున్నారు. గ్రంథాలయాలకు పూర్వ వైభవం వచ్చేలాగా నిర్వాహకులు తమ వంతు కృషిని మరియు పాఠకులకు గ్రంథాలయాన్ని మర్చిపోనివ్వకుండగా పలు రకమైన కార్యక్రమాలు చేసి గ్రంథాలయ అభివృద్ధికి అందరూ నడుంబిగించి తమదైన శైలిలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహుకులు రత్నచంద్ర, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విజయా డెయిరీ రైతులకు క్షీరబందు, కల్యాణమస్తు, విద్యా దీవెన



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** విజయా డెయిరీ ని విజయపథంలో నిలిపిన వర్గీస్ కురియన్, నందమూరి తారక రామారావు అభినందనీయులని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. విజయా డెయిరీ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘము నందు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు పాడి రైతుల సమక్షంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయా డెయిరీ లోని పాల రైతులకు అనేక సంక్షేమ పడకాలు అందిస్తున్నామన్నారు. రైతు మరణిస్తే క్షీరబందు పథకం క్రింద 50,000 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందిస్తున్నామన్నారు. కుటుంబం అలాగే ఇంట్లో శు భకార్యం జరిగితే కల్యాణమస్తు పథకం కింద 20,000 వేల రూపాయలు విలువ చేసే బంగారం కాయిన్ అందిస్తున్నామన్నారు. రైతు బిడ్డల చదువు కోసం విద్యా దీవెన పథకం కింద 50,000 వేల రూపాయలు అందిస్తున్నామని చైర్మన్ చలసాని తెలిపారు. ఇంకా రైతుల కోసమే కాకుండా పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం సంచార వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా సంగమునకు నిరంతరం పాలను సరఫరా చేసిన పాడి రైతుల ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలక వర్గ సభ్యులు , మేనేజర్ మాగంటి హరిబాబు , సూపర్ వైజర్, వేతన కార్యదర్శి, పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో ఎక్సైజ్ అధికారులు నిశాంత్, రాహుల్ దేవ్ తనిఖీలు






**ఒంగోలు,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ప్రకాశం: మద్యం నిషేధం, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ప్రకాశం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అద్దంకి ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించి అధికారులు స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అక్కడి ఉర్వశి వైన్ షాప్‌ను తనిఖీ చేసి, గరిష్ట చిల్లర ధర ఉల్లంఘనలు ఉన్నాయా అని పరిశీలించారు. వినియోగదారులకు ఎంఆర్పీ రేట్లు కనబడేలా చర్యలు తీసుకోవాలని షాప్ యాజమాన్యానికి సూచనలు ఇచ్చారు. అలాగే, ఉర్వశి వైన్ షాప్ వద్ద బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఆ తర్వాత, ఒంగోలు డిపోను సందర్శించి, స్టాక్ రికార్డులను పరిశీలించారు. తదుపరి ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయం, పరేడ్ గ్రౌండ్స్‌ను కూడా సందర్శించారు. ఫిబ్రవరి 15న, నవోదయం 2.0 కార్యక్రమంపై అవగాహన కల్పించడం, ఆంధ్రప్రదేశ్‌ను అక్రమ మద్యం నుంచి విముక్తం చేయటమే ధ్యేయంగా అక్కడ ఒక ర్యాలీ నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని మద్యం నిషేధం, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు.

# రాజస్థాన్ లో రెండు రోజుల పాటు 'పెన్' జాతీయ సమావేశాలు : తాడి రంగారావు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** 'పెన్' జర్నలిస్టు సంఘం జాతీయ సమావేశాలు రాజస్థాన్ లోని మౌంట్ అబూలో రెండు రోజులపాటు జరుగుతున్నట్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ అమరావతి క్యాపిటల్ రీజియన్ ప్రెసిడెంట్ తాడి రంగారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి17, 18,తేదీలలో రాజస్థాన్ లోని మౌంట్ అబూ లో జరిగే 'పెన్' అనుబంధ సంస్థ ఎన్. యు. జె ( ఇండియా ) న్యూఢిల్లీ సంఘం జాతీయ సమావేశములకు వెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగ్రా, న్యూ ఢిల్లీ, మధుర , జైపూర్ మరికొన్ని ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి 15 మంది సీనియర్ జర్నలిస్ట్ లు , జర్నలిస్ట్ నాయకులు వెళుతున్నట్లు తాడి రంగారావు తెలిపారు.

# ఏఎన్నార్ కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** ద ఇన్స్టిట్యూట్ అఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, విజయవాడ చాప్టర్ వారు నిర్వహించిన మయూఖ-2కె25 రాష్ట్ర స్థాయి సి.ఎం.ఎ. విద్యార్థులు సదస్సులో స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థులు డీబగ్గింగ్ పోటీలో చిరంజీవులు మహమ్మద్ నూరువుల్ల, నక్కా సాయి భరత్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ శ్రీ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ కె.ఎస్.అప్పారావు గారు, కోశాధికారి శ్రీ పర్వతనేని కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులను అభినంధించారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో 300 మందికి అన్న సమారాధన



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లో మంగళవారం సందర్భంగా 300 మంది భక్తులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఏలూరు కు చెందిన నెక్కంటి కార్తికేయ చౌదరి,కొసరాజు దుశ్యంత్ కుమార్, మెకానిక్ వేణు అన్నప్రసాద వితరణ కు సహకరించారు. ఈ కార్యక్రమం దేవాలయ ఇ ఓ పితాని తారకేశ్వరావ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దేవాలయాన్ని పూలతో అలంకరించారు. దేవాలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావటంతో వందలాదిమంది భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ రోజు అన్నదానం చేసిన దాతలను దేవాలయ సాంప్రదాయం ప్రకారం సన్మానించారు.

# వాసవి కాలేజీ లో లైలా సినిమా బృందం సందడి



**పెడన,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** మంచి సందేశాత్మకంగా రూపుదిద్దుకున్న సినిమా లైలా అని ఆ సినిమా హీరో విశ్వక్సెన్ అన్నారు. మంగళవారం నాడు ఆయనతోపాటు మరికొంతమంది పెడన మండలం నందమూరు గ్రామంలోని వాసవి కళాశాలను లైలా సినిమా ప్రమోషన్ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ మంచి కథా బలం వున్నసినిమా లైలా అన్నారు. కుటుంబం తో కలిసి చూడవలసిన సందేశాత్మక చిత్రం ఇది అని అన్నారు. హీరో తో పాటు బందరు పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలసౌరి కుమారుడు అనుదీప్ జనసేన బందరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ తనయుడు విజయ్ పెడన నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పంచకర్ల సురేష్ బాబు కళాశాల పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు

# చౌక ధరల దుకాణాలు పరిశీలించిన మండల తాసిల్దార్



**విస్సన్నపేట, ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామంలో చౌక ధరల దుకాణాలను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం నిత్యవసర సరుకుల నిల్వలను ప్రత్యక్షంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం సచివాలయంలో సేవలందిస్తున్న ఆధార్ కేంద్రం పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఐ సుజాత వీఆర్వోలు కాంతారావు, సంధ్యారాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ వెంకట్రావమ్మ దేవత కళ్యాణ మహోత్సవానికి లంక లితీష్ విరాళం





**మైలవరం,ఫిబ్రవరి 11 (వార్తాప్రభ) :** స్థానిక దేవుని చెరువులోని శ్రీ వెంకట్రా వమ్మ దేవత కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షుడు అమ్మవారి తీర్థ ప్రసాదములు తీసుకున్నారు.అనంతరం ఆలయ కమిటీకి తనవంతుగా 5000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తెలుగు యువత, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

